ప్రజాశక్తి

బుధవారం 12 జులై 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా







జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రి భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి విడదల రజని, చిత్రంలో ప్రభుత్వ విప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను, కలెక్టర్ ఎస్.డిల్లీరావు తదితరులు

కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ వైద్యం

మంత్రి విడదల రజని

జగ్గయ్యపేటలో పలు ఆస్పత్రి భవనాలకు ప్రారంభోత్సవం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యాన్ని అందించేందుకు ప్రభుత్వాస్పత్రులను కార్పొరేట్ స్థాయి ఆస్పత్రులుగా తీర్చిదిద్దుతోందని రాష్ట్ర వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, వైద్య విద్యా శాఖ మంత్రి విడదల రజని అన్నారు. వైద్య, విద్య రంగాలకు అధిక ప్రాధాన్యతనిస్తూ గ్రామ స్థాయి నుండి టీచింగ్ ఆస్పత్రి వరకు అన్ని స్థాయిల్లో ప్రభుత్వాస్పత్రులను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రి ప్రాంగణంలో రూ.3 కోట్ల నాబార్డ్ నిధులతో నిర్మించిన 50 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని, కొల్లా కౌంప్లెస్, మిట్టగూడెం వద్ద రెండు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లను మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక శాసన సభ్యులు సామినేని ఉదయభానుతో కలిసి మంత్రి విడదల రజని ప్రారంభించారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో అత్యవరస విభాగం, మైనర్ ఓటి డ్రెస్సింగ్ ఇంజక్షన్ సర్జికల్ వార్డు,

(మిగతా 6లో)





విజయవాడలో జరిగిన ధర్నాకు హాజరైన అంగన్వాడీలు; మాట్లాడుతున్న పిడిఎఫ్ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు

విస్తృత మద్దతు

- ముగిసిన అంగన్వాడీల ధర్నాలు
- భవిష్యత్ ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని నేతల పిలుపు

ప్రజాశక్తి - విజయవాడ, కలెక్టరేట్ (కృష్ణా) : వేతన పెంపు, రిటైర్‌మెంట్ బెనిఫిట్లు మంజూరు చేయాలని కోరుతూ అంగన్‌వాడీలు విజయవాడ, మచిలీపట్నం ధర్నా చౌక్‌లలో చేపట్టిన 36 గంటల ధర్నాలు మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు ముగిశాయి. ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ధర్నాల్లో ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాలకు చెందిన వేలాది మంది అంగన్‌వాడీలు పాల్గొన్నారు. రెండో రోజు కూడా మొక్కవోని దీక్షతో నిర్వహించిన ధర్నాల్లో అదే స్ఫూర్తిని, ఉత్సాహాన్ని కనపరిచారు. తదుపరి ఉద్యమాలకు పిలుపునిచ్చారు. అంగన్‌వాడీలు చేసిన నినాదాలు ఆయా ధర్నా చౌక్‌లు దద్దరిల్లాయి. ఉదయం నుంచి ధర్నా ముగిసేంత వరకు నాయకుల ప్రసంగాలు, అంగన్‌వాడీల సమస్యలను ప్రస్ఫుటం చేసే రీతిలో ప్రజానాట్యమండలి కళాకారుల పాటలు, చిన్నారుల నృత్యాలతో ధర్నా చౌక్‌లలో ఉత్సాహం నెలకొంది. అంగన్‌వాడీల సమస్యల పరిష్కారంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిర్లక్ష్య వైఖరిని, కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరిని వివరిస్తూ సాగిన నాయకుల ప్రసంగాలు అంగన్‌వాడీలను విశేషంగా ఆలోచింప చేశాయి. అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కావాలంటే పోరాటమే మార్గమని, భవిష్యత్తులో నిర్వహించే ఆందోళనలను కూడా విజయవంతం చేయాలని ఇచ్చిన పిలుపుకు అంగన్‌వాడీలు చప్పట్ల ద్వారా అంగీకారం తెలిపారు. ఈ ధర్నాల్లో పలువరు ప్రజాప్రతినిధులు, ఉద్యోగ, కార్మిక, ప్రజా సంఘాల నేతలు భాగస్వాములై సంపూర్ణ మద్దతు తెలుపుతూ మాట్లాడారు.

విజయవాడలో జరిగిన ధర్నాలో పిడిఎఫ్ ఎంఎల్‌సి కెఎస్.లక్ష్మణరావు, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్ వెంకటేశ్వర్లు, ప్రసాద్, ఎపిఎన్‌జిఓస్ అసోసియేసన్ రాష్ట్ర నాయకులు ఎ.విద్యాసాగర్, బెఫి రాష్ట్ర కార్యదర్శి ఆర్.అజయ్ కుమార్, (మిగతా 6లో)





మచిలీపట్నంలో జరిగిన ధర్నాలో మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రఘు; హాజరైన అంగన్వాడీలు

మళ్లీ తెరపైకి మెగా ఫ్లైఓవర్

- రామవరప్పాడు - నిడమానూరు మధ్య వంతెనకు గతంలో నిర్ణయం
- రూ.600 కోట్ల అంచనాతో 6.5 కిమీ మేర నిర్మాణం
- డిపిఆర్ రూపకల్పన ప్రయత్నాల్లో ఎన్‌హెచ్‌ఎఐ

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

రామవరప్పాడు, నిడమానూరు మెగా ఫ్లైఓవర్ ప్రస్తావన చాలా రోజుల తర్వాత మరోసారి తెరపైకి వచ్చింది. పెరుగుతున్న వాహనాల రద్దీ దృష్ట్యా రామవరప్పాడు రింగ్ నుంచి నిడమానూరు వరకు దాదాపు 6.5 కిలోమీటర్ల పొడవైన ఫ్లైఓవర్ నిర్మాణానికి అవసరమైన వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదిక (డిపిఆర్) నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్‌ఏఐ) ఆధ్వర్యంలో రూపొందించే ప్రయత్నాల్లో అధికారులు ఉండడంతో ఈ అంశం మరోసారి తెరపైకి వచ్చింది. విజయవాడ నగరం విఐపి జోన్‌గా మారడంతో విజయవాడ నుంచి గన్నవరం విమానాశ్రయానికి వెళ్లే రోడ్డు మార్గంలో ట్రాఫిక్ రద్దీ బాగా పెరిగిపోయింది. దీంతో రామవరప్పాడు జంక్షన్ నుంచి నిడమానూరు మధ్య జాతీయ రహదారి (ఎన్‌హెచ్)-16లో విమానాశ్రయం వైపు విఐపిలు ప్రయాణ సమయాల్లో ట్రాఫిక్ స్తంభించడం సర్వసాధారణంగా మారింది. అందువల్ల ఇక్కడ ఫ్లై ఓవర్ నిర్మించాలనే డిమాండ్ గత ఆరేళ్లుగా ఉంది. ఈనేపథ్యంలో గన్నవరం విమానాశ్రయం వైపు వాహనాల రాకపోకలను సులభతరం చేయడానికి ఈమార్గంలో మెగా ఫ్లైఓవర్ నిర్మించాలని 2017లో నాటి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని అభ్యర్థించింది. మహానాడు రోడ్డు, రామవరప్పాడు, ఇతర జంక్షన్ల వద్ద అండర్ పాస్‌ల కింద రహదారిని నిర్మించాలని ఎన్‌హెచ్‌ఏఐ మొదట ప్రతిపాదించింది. ఆ తర్వాత మహానాడు రోడ్డు జంక్షన్ నుంచి నిడమానూరు వరకు వాహనాల రాకపోకలను మళ్లించేందుకు రూ.600 కోట్ల అంచనా వ్యయంతో 6.5 కిలోమీటర్ల మేర ఫ్లైఓవర్ నిర్మించాలని అధికారులు ప్రాథమికంగా నిర్ణయించారు. అయితే దీనికి అవసరమయ్యే భూసేకరణకు అధిక వ్యయం అవుతుందని భావించి ఉప సంహరించుకున్నట్లు తెలిసింది. ఆ తర్వాత విజయవాడ బైపాస్ రోడ్డు నిర్మాణం పూర్తయిన అనంతరం ఈ మార్గంలో ట్రాఫిక్



తగ్గుతుందని భావించిన ఎన్‌హెచ్‌ఏఐ ఈ ప్రాజెక్టును పట్టించుకోలేదు. మరోవైపు బెంజిసర్కిల్ ఫ్లైఓవరు బెంజ్‌సర్కిల్‌తో పాటుగా నిర్మలా కాన్వెంట్, గురునానక్‌రోడ్‌లో ఉన్న మూడు ప్రధాన ట్రాఫిక్ జంక్షన్లలో వాహనాల రద్దీని తగ్గించడానికి ఉపయోగపడుతున్నా సమస్యకు శాశ్వత పరిష్కారం మాత్రం ప్రశ్నార్థ కంగా మారింది. ప్రధానంగా మహానాడు రోడ్డు, రామవరప్పాడు, ప్రసాదం పాడు, ఎనికేపాడు, నిడమానూరు తదితర ఏరియాల్లో ట్రాఫిక్ నిలిచిపోవడం సాధారణంగా మారింది. ప్రమాదాలు కూడా సర్వ సాధారణంగా మారాయి. గతేడాదిలో సుమారు 13 మంది ఈ మార్గంలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు పోగొట్టుకున్నట్లు పోలీసులు చెబుతున్నారు. మరోవైపు గన్నవరం వరకు విజయవాడ నగరం వేగంగా విస్తరిస్తు న్నందు వల్ల జాతీయ రహదారిపై రానున్న రోజుల్లో ట్రాఫిక్ రద్దీ బాగా పెరిగే అవకాశం ఉందని ట్రాఫిక్ పోలీసులు భావిస్తున్నారు. ఈనేపథ్యం లోనే ఎన్‌హెచ్‌ఏఐ ఈ ఫ్లైవోవర్‌పై దృష్టి సారించినట్లు తెలిసింది.

45 మంది స్మగ్లర్ల అరెస్టు

- నలుగురిపై పీడీ యాక్ట్
- 51.6 కిలోల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : జిల్లావ్యాప్తంగా గంజాయి, మాదకద్రవ్యాల నేరస్తులపై జిల్లా పోలీసుల ఉక్కుపాదం మోపారు. 45 మంది కరుడుగట్టిన అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లర్లను అరెస్ట్ చేశారు. స్థానిక పోలీసు కార్యాలయంలో మంగళవారం జిల్లా ఎస్పీ పి.జాషువా నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లావ్యాప్తంగా ఈనెల 10వ తేదీ వరకు గంజాయి స్మగ్లర్లపై చేసిన దాడుల వివరాలను వెల్లడించారు. ఎస్పి తెలిపిన వివరాల ప్రకారం...చిలకలపూడి, కత్తివెన్ను, గుడివాడ 1వ, 2 వ పట్టణ, తాలూకా, గన్నవరం, ఉంగుటూరు, పెనమలూరు, కంకిపాడు, వీరవల్లి, ఉయ్యూరు టౌన్, రూరల్, హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో మొత్తం 45 మంది గంజాయి స్మగ్లర్లు, పెడ్లర్లు, స్మోకర్లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి మొత్తం 51.600 కిలోల గంజాయిను స్వాధీనం చేసుకున్నారు. నలుగురిపై పీడీ యాక్ట్ ప్రయోగించి రాజమండ్రి సెంట్రల్ జైలుకు పంపారు. గత నాలుగేళ్లలో 219 కేసులు నమోదు చేసి 616 మంది అరెస్ట్ చేశారు. 203 మందిపై షీట్లు ఓపెన్ చేశారు. గత సంవత్సరం 95 కేసులు

(మిగతా 6లో)



స్వాధీనం చేసుకున్న గంజాయిని పరిశీలిస్తున్న కృష్ణాజిల్లా ఎస్‌పి జాషువా తదితర అధికారులు

జిజిహెచ్‌లో మెరుగైన వైద్యం అందించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ, హెల్త్ యూనివర్సిటీ

ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలోని సూపర్ స్పెషాలిటీ విభాగంలో మరుగుదొడ్ల పైపులైన్లు, డ్రైనేజీ మరమ్మతులు చేపట్టి రోగులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపర్ స్పెషాలిటీ విభాగంలోని శానిటేషన్ మెరుగుదలపై విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్‌లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారుల సమన్వయంతో అవసరమైన చోట్ల పాడైన పైపులను తొలగించి కొత్తవి ఏర్పాటు చేయాలన్నారు. మరుగుదొడ్లలో నీరు నిల్వ ఉండటానికి తగిన కారణాలను ఇంజనీరింగ్ అధికారుల నుండి అడిగి



తెలుసుకున్నారు. సూపర్ స్పెషాలిటీ విభాగంలో డ్రైనేజీ, ఎలక్ట్రికల్ వ్యవస్థపై వస్తున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకోవాలని, ప్రస్తుతం ఉన్న ఎస్‌టిపి ప్లాంట్ వినియోగంలోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఏపిఎంఎస్ఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యం. లింగయ్య నాయుడు, కార్పొరేషన్ ఇ ఇ చంద్రశేఖర్, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేష్, గ్రాడ్యుయల్ ఇంజనీర్ టి.వీర మణికంఠ, డిప్యూటి ఇఇ ఎస్‌వివి సత్యనారాయణ, డిఇ పాత్రుడు పాల్గొన్నారు..

కుటుంబ నియంత్రణలో సేవలందించిన వారికి సత్కారం

కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించడం ద్వారా నూతన అధ్యాయానికి నాంది పలికి దేశ పురోగతికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ యస్ ఢిల్లీరావు అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయ వీడియోకాన్ఫరెన్స్ హాల్‌లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కుటుంబ నియంత్రణలో ఉత్తమ సేవలందించిన, ఆపరేషన్ చేయించుకున్న వారికి కలెక్టర్ ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఎం.సుహాసిని పాల్గొన్నారు.

సిపిఎం కార్యకర్త బాబు మృతి

ప్రజాశక్తి-విజయవాడ: కృష్ణలంక 22వ డివిజన్ సిపిఎం సీనియర్ కార్యకర్త ఎస్‌కె బాబు సోమవారం సాయంత్రం మృతిచెందారు.



మృతదేహాన్ని సిపిఎం నాయకులు సందర్శించి నివాళులర్పించారు. బాబు మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. డివిజన్‌లో జరిగిన అనేక ఉద్యమాల్లో బాబు ప్రత్యక్షంగా పాల్గొన్నారని గుర్తు చేశారు. బాబు అంత్యక్రియలు స్వర్గపురిలో మంగళవారం కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తూర్పు సిటీ కార్యదర్శి వర్గ సభ్యులు బత్తుల చిన్నారావు, నగర కమిటీ సభ్యులు విజ్జి గురుమూర్తి, నాయకులు తాతా సాంబయ్య, కాయల లక్ష్మణరావు, వాజ శ్రీను, టి తాండవ కృష్ణ, పి కొండ, పి శ్రీను, ఉపేంద్రయ్య, ఎస్ బాపనయ్య, కె ఆనంద్, ఎస్ కాశయ్య, కె శ్రీను, బి కవితమ్మ తదితరులు పాల్గొన్నారు.

'ఎకరాకు రూ.10 వేలు సాగు సాయం అందించాలి'

ప్రజాశక్తి-నందిగామ: తెలంగాణ ప్రభుత్వ తరహాలో ప్రతి రైతుకు ఎకరాకు పది వేల రూపాయలు సహాయం అందించాలని ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు డిమాండ్ చేశారు. మంగళవారం ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో నందిగామ గాంధీ సెంటర్లో రైతులు సామూహిక దీక్షలు చేపట్టారు. రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా కో కన్వీనర్ చుండూరు వెంకట సుబ్బారావు మాట్లాడుతూ జులై 17, 18, 19 తేదీలలో అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జులై 26 నుండి 30వ తేదీ వరకు విజయవాడ కేంద్రంగా సామూహిక రైతు దీక్షలు, జులై 31 నుండి నిరవధిక దీక్షలు ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శులు మన్నే హనుమంతరావు, షేక్ కాసిం, పి నాగభూషణం, పట్టణ కార్యదర్శి వేముల వీరయ్య, సహాయ కార్యదర్శి కట్టా చామంతి పాల్గొన్నారు.

మానసిక రోగుల తరలింపు

ప్రజాశక్తి-నందిగామ: మానసిక పరిస్థితి సరిగ్గా లేక నందిగామ పట్టణంలో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న ఇద్దరు మానసిక రోగులను నందిగామ సిఐ హనీష్ మెరుగైన వైద్యం కోసం వైజాగ్ ప్రభుత్వ వైద్యశాలలో జాయిన్ చేశారు. నందిగామ పరిధిలోని డి.వి.ఆర్ కాలనీ కి చెందిన ఇద్దరు యువకులు నాగేళ్ల కృష్ణ, నాగేళ్ల వినోద్‌ల మానసిక పరిస్థితి సరిగా లేనందున చాలా కాలం నుండి ప్రజలను, మహిళలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. వీరివలన చుట్టుపక్కల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గుర్తించిన నందిగామ పోలీసులు వీరికి మెరుగైన మానసిక వైద్యం అందించాలన్న సదుద్దేశంతో నందిగామ అడిషనల్ జ్యుడిష్యల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ షేక్ రియాజ్ ఆదేశాలు తీసుకుని మంగళవారం మానసిక పరిస్థితి సరిగా లేని యువకులను విశాఖపట్నం ప్రభుత్వ మానసిక వైద్యశాల నందు చికిత్స నిమిత్తం అప్పగించారు.

ప్రవల్లిక మృతదేహానికి రీ పోస్టుమార్టం

ప్రజాశక్తి-వత్సవాయి: పోలంపల్లి గ్రామానికి చెందిన తుంగ ప్రవల్లిక మేలో ప్రమాదవశాత్తు బావిలో పడి మృతిచెందింది. ఆమెపై కొందరు వ్యక్తులు అత్యాచారం చేశారని, చంపారని బంధువులు ఆరోపణలు చేశారు. పోస్టుమార్టం నివేదిక, ఆర్‌ఎస్‌ఎఫ్‌ఎల్ నివేదికలో ప్రమాదవశాత్తు చనిపోయినట్లు ధ్రువపత్రాలు వచ్చాయి. అయినా కూడా బాధితులు తరఫున మరికొందరు ఈ నివేదిక స్పష్టమైనది కాదని రీ పోస్ట్‌మార్టం నిర్వహించాలని డిమాండ్ చేయడంతో మంగళవారం విజయవాడ నుంచి వచ్చిన వైద్యులు రీ పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం అంత్యక్రియలు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వైకుంఠరావు, ఆర్ఐ శ్రీనివాసరావు, సెక్రటరీ దుక్కే రంగారావు, నందిగామ ఎస్ఐ సోమేశ్వరరావు, వత్సవాయి ఎస్ఐ అభిమన్యు పాల్గొన్నారు.

దుర్గమ్మకు ఆషాఢం సారె

ప్రజాశక్తి-వన్‌టౌన్: కనకదుర్గమ్మకు మంగళవారం దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ఆషాఢ మాసం సందర్భంగా సారె సమర్పించారు. ఈ సందర్భంగా వన్‌టౌన్ బ్రాహ్మణ వీధి, జమ్మిదొడ్డి వద్దకు విచ్చేయగా ఆలయ కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఉప ముఖ్యమంత్రికి జమ్మిదొడ్డిలోని దేవతామూర్తుల వద్ద మంగళ వాయిద్యాలు, వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి సారె సమర్పించి పంచహారతుల సేవలో పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి : సిఐటియు



మాట్లాడుతున్న సిఐటియు ఉపాధ్యక్షులు బోయి సత్యబాబు

ప్రజాశక్తి-వన్‌టౌన్: రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని సిఐటియు పశ్చిమ సిటీ ఉపాధ్యక్షులు, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు డిమాండ్ చేశారు. మంగళవారం సర్కిల్-1 కార్యాలయం వద్ద విఎంసి కార్మికులతో గేట్ మీటింగ్ సమావేశం జరిగింది. సత్యబాబు మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుండి డ్వాక్రా సీఎం ఈవై కాంట్రాక్ట్ కార్మికులుగా పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేస్తానని అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి నాలుగు సంవత్సరాలు అయినా అమలు చేయకుండా ఆప్కాస్ పేరుతో మోసగించడం అన్యాయమన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేస్తామని మాట ఇచ్చి మోసం చేశారన్నారు. ఈ నెల 20వ తేదీ మున్సిపల్ కార్యాలయాల వద్ద పెద్ద ఎత్తున చేపట్టిన ధర్నాకు కార్మికులు తరలిరావాలన్నారు.

భార్య హత్య

ప్రజాశక్తి-మైలవరం

భార్య గొంతు కోసి భర్త హత్య చేసిన సంఘటన మైలవరంలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మైలవరానికి చెందిన పెనుముక్కల మధు మురళికి తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లా మధిరకు చెందిన దుర్గాభవాని (21)తో ఐదేళ్ల క్రితం వివాహం అయింది. వీరికి ఒక బాబు, పాప ఉన్నారు. మురళి టైల్స్ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం సాయంత్రం రామకృష్ణకాలనీలో వారు నివాసం ఉంటున్న ఇంటిలో ఇద్దరు ఘర్షణ పడ్డారు. ఈ నేపథ్యంలో మురళి కూరగాయల కత్తితో భార్య గొంతు కోశాడు. ఆమె అక్కడికక్కడే మృతిచెందింది. మైలవరం ఏసిపి ఎం.రమేష్, సిఐ మోహన్‌రెడ్డి, ఎస్ఐ.హరిప్రసాద్ సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మురళిని అదుపులో తీసుకొని మైలవరం పోలీస్‌స్టేషన్ కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పవన్‌కల్యాణ్ వ్యాఖ్యలపై వాలంటీర్ల నిరసన

ప్రజాశక్తి-విజయవాడ : వాలంటీర్ వ్యవస్థపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలను నిరశిస్తూ వాలంటీర్లు మంగళవారం ముత్యాలంపాడులో నిరసన తెలిపారు. డౌన్ డౌన్ పవన్ కళ్యాణ్ అంటూ నినాదాలతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సేవలందించే వాలంటీర్లను జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సంఘ విద్రోహ శక్తులతో పోల్చటం హేయమని అన్నారు. ప్రభుత్వానికి, వాలంటీర్ వ్యవస్థకు మంచి పేరు వస్తుందనే కడుపుమంటతో జనసేన అధినేత దుర్మార్గపు మాటలు మాట్లాడుతున్నాడని విమర్శించారు. ఇప్పటికైనా పవన్ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని.. వాలంటీర్లకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పెనుమత్స శిరీష, వైసిపి నాయకులు పెనుమత్స సత్యం, బెజ్జం రవికుమార్, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



సమస్యల పరిష్కారానికి ఆశా వర్కర్ల వినతి

ప్రజాశక్తి-తిరువూరు: తమ సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 18వ తేదీన చలో విజయవాడకు వెళుతు న్నామని సిఐటియు అధ్వర్యంలో రాజుగూడెం, తిరువూరు అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లకు ఆశా వర్కర్లు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి బి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఆశ వర్కర్లు గ్రామీణ ప్రాంతంలో పేద గర్భిణీలకు, బాలింతలకు, శిశు వులకు, ఆరోగ్య సేవలు అందించడంలో ఆశ ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. అంతేకాకుండా వారివారి ఏరియాలో అధికారులకు అవసరమైన సమాచారాన్ని అత్యవసర సమయంలో ఎప్పటికప్పుడు అందజేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆరోగ్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఆశా కార్యకర్తలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తంచే శారు. ఆశా కార్యకర్తలకు సంబంధంలేని పనులు అప్పగించవద్దని, అంతర్జాలం పనిభారం తగ్గించాలని, మెయింటినెన్స్ చేయాల్సిన రికార్డులను డిపార్ట్మెంట్ అందించాలని, అనారోగ్యానికి గురైన ఆశా కార్యకర్తలకు క్యాజు లీవ్, మెడికల్ లీవ్ ఇవ్వాలని, కనీస వేతనం ఇవ్వాలని తదితర డిమాండ్లతో విజయవాడలో ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తల యూనియన్ నాయకులు రమాదేవి, కష్ణవేణి, చిట్టెమ్మ, సులోచన, విజయకుమారి, వరలక్ష్మి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.





బెజవాడ రాజారావుకు సత్కారం

ప్రజాశక్తి-భవానీపురం: వన్‌టౌన్‌లోని తెల్లప్రోలు రాజా హైస్కూల్‌లో గణితోపాధ్యాయునిగా పని చేసిన బెజవాడ రాజారావు వద్ద విద్యను అభ్యసించిన ఆనాటి పూర్వ విద్యార్థినిలు గురుభక్తిని చాటుకున్నారు. ప్రస్తుతం విద్యాధరపురం అరవింద వీధిలో బెజవాడ రాజారావు హైస్కూల్‌ను నిర్వహిస్తున్న పాఠశాల కరస్పాండెంట్ బెజవాడ రాజారావును మంగళవారం పాఠశాలలో విశ్రాంత బ్యాంక్ మేనేజర్ ఆలమూరి అలివేలు మంగతాయారు, సరస్వతి కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యను అభ్యసించే ఇద్దరు పేద విద్యార్థులకు తమవంతుగా రూ.25 వేలు ఆర్థిక సహాయాన్ని బెజవాడ రాజారావు హైస్కూల్ ట్రస్ట్‌కు అందజేశారు.

బస్‌పాస్‌లు పంపిణీ

ప్రజాశక్తి-మైలవరం: స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో చదివే విద్యార్థినులకు శ్రీ విజయలక్ష్మి జ్యువెలర్స్ సౌజన్యంతో ఉచిత బస్ పాస్ లను షాపు యజమాని బయన శ్రీనివాసరావు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ పేద,మధ్యతరగతి విద్యార్థినిలు వారి వారి గ్రామల నుండి పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరై ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను అర్థం చేసుకుని, ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. పాఠశాల ప్రధానో పాధ్యాయులు సూరిబాబు మాట్లాడుతూ విద్యార్థులకు ఉచిత బస్‌పాస్‌లు అందజేసిన శ్రీనివాసరావును అభినందించారు.

టమోటా ధరలపై టిడిపి నిరసన

ప్రజాశక్తి-భవానీపురం: 42వ డివిజన్ శివాలయం సెంటర్‌లో మాజీ ఎమ్మెల్సీ బుద్ద వెంకన్న, మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా ఆధ్వర్యంలో ప్రజలకు కిలో రూ.30 చొప్పున టిడిపి నాయకులు టమోటాలను అందచేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన టిడిపి నాయకులు కాండ్రేగుల రవీంద్ర, మాజీ కార్పొరేటర్ పత్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలకు టమోటాలను సైతం అందుబాటు ధరల్లో అందించలేని దుస్థితిలో జగన్ ప్రభుత్వం వుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వల్లభనేని ప్రసన్నలక్ష్మి, పెద్ది శ్రీనివాసరావు, శివాజీ, కాళిదాసు, మహేష్, ప్రభాకర్, నాగభూషణం, సంగిరెడ్డి నాగేశ్వరరావు, నాగోతి రామారావు, ఈగల సాంబ, బేవర జోగేష్ తదితరులు పాల్గొన్నారు.

పశువైద్య కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి- గుడ్లవల్లేరు

మండ లంలోని కవుతరం గ్రామీణ పశు వైద్య కేంద్రాన్ని మంగళ వారం జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎం ఎస్ఎ దివాకర్ ఆకస్మిక తనిఖీ చేశారు. అక్కడ వియల్ఓగా పని చేస్తున్న ప్రభా కర్‌ని మందుల వాడకం వాటి వివరాలు, నిల్వ ఉన్న మం దులను రిజిస్టర్ ప్రకారము పరిశీలించారు. అవసరమైన పశు వులన్నిటికీ మందులను ఉపయోగించవలసిందిగా ఆదేశించారు. గేదెలకు, ఆవులకు గొంతు వ్యాధి నిరోధక టీకాలు, గొర్రెలు మేకలకు చిటుక వ్యాధి నివారణకు, నీలి నాలుక వ్యాధి నివారణకు ఉచితంగా అందిస్తున్న టీకాలను జులై నెలాఖరులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. రిజిస్టర్స్ సిబ్బంది పనితీరు పరిశీలించి తగు సూచనలు, సలహాలు చేశారు.





విన్నకోటలో 'జగనన్న సురక్ష'

ప్రజాశక్తి - గుడ్లవల్లేరు

మండలంలోని విన్నకోట గ్రామ పంచాయతీలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "జగనన్న సురక్షా" కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. సచివాలయము పరిధిలో గల లబ్దిదారులకు వారి సమస్యను గుర్తించి వారికి కావలసిన, కులము, ఆదాయ, కుటుంబసభ్యుల ధ్రువపత్రములు, బియ్యం కార్డులు మరియు ఆధార్ మూడు నాలుగు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమములో గుడివాడ ఎన్.టి.ఆర్. స్టేడియం కమిటి వైస్ చైర్మన్ పాలేటి చంటి మండల పరిషత్ ఉపాధ్యక్షులు శాయన వెంకట పూర్ణ రవి కుమార్ విన్నకోట సర్పంచ్ ముత్యాల సాంబయ్య, శాయన హరి ప్రసాద్, మానికొండ అర్జున చినగొన్నూరు సర్పంచ్ కోటప్రోలు శివ నాగ జయ ప్రసాద్ మండల పరిషత్ అభివద్ధి అధికారి దారపు శ్రీనివాస్, మండల తహశీల్దారు అబ్దుల్ రెహమాన్ మస్తాన్, మండల విస్తరణాధికారి వి.దిలీప్ కుమార్, మండల డిప్యూటి తహశీల్దారు కనకదుర్గ, పంచాయతీ కార్యదర్శి వి.ఎలిషా రావు సచివాలయ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, వాలంటిర్లు, లబ్దిదారులు పాల్గొన్నారు.

కృష్ణా వర్సిటీలో ప్రాంగణ ఎంపికలు

ప్రజాశక్తి - మచిలీపట్నం రూరల్

కృష్ణా యూనివర్సిటీ రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో హెటిరో ఫార్మా కంపెనీలో వివిధ విభాగాలలోని ఉద్యోగాల కొరకు కృష్ణా యూనివర్సిటీలో ప్రాంగణ ఎంపికలు మంగళవారం నిర్వహించారు. ఈ ప్రాంగణ ఎంపికలకు ఎమ్.ఎస్.సీ, బి.ఎస్.సీ, బి.ఎ, ఐ.టీ.ఐ, డిప్లొమా మెకానికల్ అభ్యర్థులు రెండు వందల మందికి పైగా పాల్గొనగా 50 మందికి పైగా ఉద్యోగాలు పొందినట్లు రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ డి.రామ శేఖర రెడ్డి తెలిపారు. ఈ ప్రాంగణం ఎంపికలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ ప్రతినిధిగా టి.మధు, హెటిరో కంపెనీ నుంచి ప్రతినిధులుగా విజయ కుమార్ రెడ్డి, విజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రసాయన శాస్త్ర అధ్యాపకులు కె.సీతాలు, జి. రవి తదితరులు పాల్గొన్నారు.

అధిక జనాభాతో నష్టాలపై అవగాహన అవసరం

జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి - కలక్టరేట్ (కృష్ణా)

అధికముగా పెరుగుతున్న జనాభా వలన కలిగే నష్టాలు, ఆరోగ్యకరమైన మరియు సంతోషంగా జీవించే చిన్న కుటుంబాల ప్రాముఖ్యతపై ప్రజలలో విస్తత అవగాహన కల్పించడానికి తగిన సేవలు సలహాలు అందించాలని జిల్లా కలెక్టర్ పి.రాజబాబు సూచించారు. మంగళవారం ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ చాంబర్లో గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ అధిక జనాభా వల్ల అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయని, చిన్న కుటుంబాలు ఆనందంగా గడుపుతారని ఈ తేడాలను వైద్య అధికారులు విస్తతంగా ప్రచారం కల్పించాలన్నారు.ఈ సందర్భంగా జిల్లాలో శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతి అయిన వ్యాసెక్టమి పాటించిన విశ్వనాథపల్లి రాము దంపతులకు , తాత్కాలిక పద్ధతులైన పిపిఐయుసిడి పాటించిన బద్వేలు లావణ్య , దాసరి జ్ఞాన పుష్ప దంపతులకు మరియు అంతర్ ఇంజక్షన్ వాడిన గర్ల జ్యోతిర్మయి దంపతులకు ప్రశంసా పత్రం తో పాటు ఐదు వేల రూపాయలు నగదు పారితోషకాన్ని అందించారు. అదేవిధంగా కుటుంబ సంక్షేమ కార్యక్రమా అమలులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వైద్యాధికారులు ఎన్. లీలా ప్రియదర్శిని, వై . అనిత , పి హరి రంగ ప్రసాద్ లకు మరియు క్షేత్రస్థాయిలో పి.వాణి, పి.ప్రశాంత్ కుమారి మహిళ ఆరోగ్య కార్యకర్తలకు కే. సుధారాణి ,వి . కిరణ్మయి ఆశా కార్యకర్తలకు ప్రశంసా పత్రం తో పాటు నగదు పారితోషికాలను అందించారు. తొలుత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం వద్ద నుండి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ జి గీతాబాయి తమ కార్యాలయం నుండి ర్యాలీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి రామారావు, డాక్టర్ సుదర్శన్ డిపిఎంఓ, దీవెనమ్మ డిపిహెచ్ఎన్ఓ, బి శివసాంబిరెడ్డి, బి.రాజేంద్ర కుమార్, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, గ్రేస్ కాలేజీ ఆఫ్ నర్సింగ్ సంస్థల విద్యార్థునులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ తెరవాలని సిపిఎం ధర్నా

ప్రజాశక్తి - గన్నవరం

గన్నవరం పంచాయతీ కార్యాలయంలో 20 రోజులుగా మూతపడిన ఆర్వో ప్లాంట్‌ను వెంటనే తెరిపించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం గన్నవరం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ.. 20 రోజులుగా ఆర్వో ప్లాంట్ మూతపడడంతో తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రైవేట్ ప్లాంట్లకు వెళితే అధిక రేట్లు వసూలు చేసి జనం జేబులు లూటీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల రూపాయల వ్యయంతో ప్లాంట్లో నూతన పరికరాలను అమర్చిన ఏడాదికే అవి పాడవడంపై వెంటనే అధికారులు విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. గన్నవరం పట్టణంలోని ప్రజల మంచినీటి అవసరాలను దష్టిలో పెట్టుకుని



వెంటనే ప్లాంటును బాగు చేయించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా గన్నవరం పంచాయతీ పాలన వ్యవహారంలో వస్తున్న ఇబ్బందుల వల్ల అనేక సమస్యలు పరిష్కారం కాకుండా పెండింగ్‌లో పడుతున్నాయని జిల్లా కలెక్టర్ సరిచేయాలని విన్నవించారు. వీఆర్వో ప్లాంట్ పట్టణ ప్రజలకు ఎంతో అవసరంగా ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కే.వెంకటేశ్వరరావు, ఉదయ భాస్కర్ రావు, పఠాన్ సర్దార్, సాంబశివరావు, మూర్తి, మిరప నాగేశ్వరరావు, సూరగాని సాంబశివరావు, గ్రామ పెద్దలు జాస్తి తాతారావు, సిఐటియు నాయకులు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

ధృవపత్రాల సమస్య పరిష్కారానికే 'సురక్ష'

ప్రజాశక్తి – కోడూరు

క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కరించేందుకే జగనన్న సురక్ష గ్రామ సభలు, సమావేశాలు, నిర్వహించటం జరుగుతుందుని అవనిగడ్డ నియోజకవర్గం ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. మంగళవారం కోడూరు మండల పరిధిలోని వి.కొత్తపాలెం గ్రామ సచివాలయం వద్ద జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీలో సీఎం జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ సుపరిపాలన దేశానికే ఆదర్శమన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్క లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేకూర్చాలన్నదే వైయస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్య లక్ష్యం అని సింహాద్రి రమేష్ బాబు పేర్కొన్నారు. సచివాలయాల సేవలు జగనన్న సురక్ష సభలు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు చాలా ప్రయోజనకరమని తెలియజేశారు. ఇంటి వద్దకే వచ్చి ప్రజల అర్జీలు తీసుకొని గంటల వ్యవధిలోనే అవసరమైన సర్టిఫికెట్లు జారీ చేయడం చారిత్రాత్మకం అని గతంలో ఏ ప్రభుత్వం



కూడా ఇలాంటి పథకాలు కార్యక్రమాలు చేపట్టలేదని అన్నారు. అనంతరం శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు చేతుల మీదుగా 740 మంది లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండలం జడ్పిటిసి యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ, ఎంపీపీ కొండవీటి వెంకట కుమారి, వైస్ ఎంపీపీ వెంకటేశ్వరరావు, సర్పంచ్ యలవర్తి నాంచారయ్య, జిల్లా రైతు విభాగం నాయకులు కొండవీటి వీర వెంకటనారాయణ, మాధవరావు మాధవరావు, చందర్రావు, వెన్న ప్రసాద్, తాసిల్దార్ల లతీఫ్ పాషా, ఎంపీడీవో ఆకుల పాండురంగారావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామస్తులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రతో వైసిపిలో వణుకు - మాజీ ఎంఎల్ఎ రావి

ప్రజాశక్తి - గుడివాడ



టిడిపి యువ నాయకుడు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రకు ప్రజలనుండి వస్తున్న అదరణకు అధికార పార్టీకి వణుకు వస్తుందని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం నారా లోకేష్ యువగళం పాదయాత్ర 2000 వేల కిలోమీటర్లు చేరుకున్న సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బైపాస్‌రోడ్‌లోని చేపల మార్కెట్ నుండి నెహ్రు చౌక్ వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలోని రాక్షస పాలన కొనసాగుతుందన్నారు. విద్యార్థులకు స్కూల్స్‌కు కాలేజీలకు అవసరమైన సర్టిఫికెట్లు విద్య సవత్సరంలో ఏ ప్రభుత్వం అయిన తొందరగా సర్టిఫికేట్లు అందజేయడం జరుగుతుందని, నేడు మన రాష్ట్రంలో ప్రతి విషయాన్ని గొప్పగా చెప్పుకు నేందుకు జగనన్న కార్యక్ర మాలు అంటు తాత్సారం చేసుందని అన్నారు. రాష్ట్రంలో నేడు నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నా పట్టించుకోకుండా, లేనిపోని అర్భాటలకు ప్రభుత్వం ప్రజాధన్నాన్ని వృథా చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి షేక్ ముజాహిద్, వాణిజ్య విభాగపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోకవరపు సునీల్, నాయకులు కొల్లి రమ్య, షయ్యద్ జబీన్, షేక్ జానీషరీఫ్, కంచర్ల సుధాకార్, రామదేణు వేణుబాబు, యార్లగడ్డ సుధరాణి, వేముల సుజాత, మాదల సునీత పాల్గొన్నారు.

ఘనంగా ఇయు ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి - గన్నవరం



ఏపీఎస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ 72వ ఆవిర్భావ దినోత్సవం గన్నవరం డిపోలో మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు నాగేశ్వరరావు పతాక ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి డిపో ప్రెసిడెంట్ డి వి వి. నారాయణ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధులుగా రాష్ట్ర డిపై జనరల్ సెక్రటరీ ఎండీ .ప్రసాద్, కృష్ణా జిల్లా ప్రెసిడెంట్ ఎజె.రత్నాకర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసాద్ మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులను గవర్నమెంట్‌లో విలీనం చేసినందుకు ముఖ్యమంత్రికి కతజ్ఞతలు తెలిపారు. హయర్ పెన్షన్ స్కీమ్ గురించి ఎంప్లాయిస్‌కు విపులంగా వివరించారు. 1952లో ఎపిఎస్ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్ ఆవిర్భావం నుండి నేటి వరకూ ఎంప్లాయిస్ యూనియన్ ఏవిధంగా పాటుపడిందో తెలియజేసారు. కృష్ణా జిల్లా ప్రెసిడెంట్ ఎజె.రత్నాకర్ మాట్లాడుతూ 72 సంత్సరాలలో కార్మికుల కోసం ఏవిధంగా పాటుపడిందో తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో డిపో సెక్రెటరీ టి.వి.కె.రావు, పబ్లిసిటీ సెక్రెటరీ ఎస్ఎన్.ఎల్.రావు, జాయింట్ సెక్రటరీలు కె.బి.ఎం.రావు, పిడి.బాబు, డ్రైవర్ అసోసియేషన్ సెక్రెటరీ కె.ఎస్.రావు, గ్యారేజ్ సెక్రెటరీ పరుశురాం, ఎంప్లాయిస్ అండ్ మహిళ ఎంప్లాయిస్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి డిపో గౌరవ అధ్యక్షులు వి.ప్రసాద్ వందన సమర్పణతో ముగిసింది.

నోటు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - గుడ్లవల్లేరు




స్థానిక అంబేద్కర్ నగర్, నీలకంఠేశ్వర పురం ప్రాథమిక పాఠశాలలో చదువు తున్న విద్యార్థులకు డాక్టర్ కొల్లిపర సత్య వెంకట రాజేష్ జ్ఞాపకార్థం కొల్లిపర సత్యనారాయణ రావు సత్యవతి వెల్ఫేర్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ చేశారు. పేద విద్యార్థులకు సేవా కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమని ఎన్ ఇ ఓ గోపాలరావు అన్నారు. అంతేకాక అంగన్వాడి కేంద్రాలకు, దివ్యాంగ పాఠశాలలో కుర్చీలు, చాపలు, డైపర్స్ అవసరమైన వస్తువులను అందజేయడం చాలా ఉన్నతమైన ఆలోచన అని అన్నారు. సుమారు 15 వేల రూపాయల విలువ గల పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వాసవి క్లబ్ అధ్యక్షులు కొల్లిపర అనసూయ, కొల్లిపర పార్థసారథి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులకు అదృశ్యమైన వృద్ధుడి అప్పగింత

జనసేన ఆర్‌కెకు అభినందనలు

ప్రజాశక్తి - గుడివాడ

గుర్తు తెలియని వృద్ధుడిని కుటుంబ సభ్యులు చెంతకి చేర్చిన జనసేన నాయకుడు డాక్టర్ మా చర్ల రామకృష్ణ(ఆర్‌కె)ను పలు వురు అభినందిం చారు. మంగళ వారం స్థానిక ఫ్లైవర్ బ్రిడ్జి మీద గుర్తు తెలియని వృద్ధుడు మార్గ మధ్యంలో అటు ఇటు తిరగ డంతో పట్టణంలోని పలువురు జనసేన అర్‌కె దృష్టికి తీసుకురావడంతో స్పందిచిన ఆర్‌కె వృద్ధుడికి ఆహారం అందజేసి వివరాలు సేకరించి కుటుంబ సభ్యులకి అప్పగించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు ఆర్‌కె మాట్లాడుతూ దయచేసి తల్లిదండ్రులను ఒంటరిగా రోడ్లమీద పంపించడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నూనె అయ్యప్ప, చరణ్ తేజ్, తదితరులు పాల్గొన్నారు,



మఠా కార్మికులకు సమగ్ర చట్టం కోసం పోరాటం

యూనియన్ రాష్ట్ర కన్వీనర్ కె.ఉమామహేశ్వరరావు



సమావేశంలో మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి-వన్‌టౌన్: రాష్ట్ర ప్రభుత్వం మఠా, హమాలీ కార్మికులకు సమగ్ర చట్టం, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తానని ఎన్నికల ముందు ఇచ్చిన హామీ అమలు చేయకుండా మోసం చేసిందని, అందుకే సంక్షేమ చట్టాన్ని సాధించుకునేందుకు రాష్ట్ర వ్యాపితంగా పోరాటాలకు మఠా కార్మికులు సిద్ధం కావాలని మఠా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కన్వీనర్ కె. ఉమామహేశ్వరరావు పిలుపు నిచ్చారు. మంగళవారం వన్‌టౌన్‌లోని మోటూరు హనుమంతరావు శ్రామిక భవన్‌లో మఠా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఎం.బ్రహ్మయ్య అధ్యక్షత మఠా కార్మికుల జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర కన్వీనర్ కె.ఉమామహేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ మఠా కార్మికుల సమగ్ర చట్టంలో పని భద్రత, ఈఎస్ఐ, పిఎఫ్, పెన్షన్, ఆరోగ్యబీమా, గుర్తింపు కార్డు తదితర సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మఠా కార్మికులపైన పోలీస్, ఆర్.టి.వో వారి వేధింపులు ఆపాలని, మోసే బరువులకు తగిన కూలీ ఇచ్చి, 50 కేజీలకు మించిన బరువులను నియంత్రించాలని కోరారు. వీటి సాధన కోసం ఇంకా ఎదురు చూపులు వద్దని, పోరాటంతోనే సాధించుకోవాలని మఠా కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి ఎం.సీతారాములు, నారాయణ, చౌదరి, నరసింహులు, దాసు, శ్రీను, అప్పన్న, కె.వి.రమణ, రోశయ్య, లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి జగనన్న సురక్ష : ఎంఎల్‌సి అరుణ్‌కుమార్

ప్రజాశక్తి-కంచికచర్ల: ప్రజా సమస్యలు తెలుసుకుని, సత్వరమే పరిష్కరించటమే జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ అన్నారు. కంచికచర్ల మండలం పరిటాల గ్రామ సచివాలయం లో మంగళవారం సురక్ష కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు వివిధ రకాల సర్టిఫికెట్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు ఇళ్ళ వద్దకే వచ్చి తెలుసుకొని, సమస్యలను ఐక్కడిక్కడే పరిష్కరించే వ్యవస్థను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తీసుకు వచ్చారన్నారు. లంచంతో పని లేకుండా నేరుగా లబ్ధదారుల ఖాతాల్లోకి సంక్షేమ పథకాలు చేరవేసిన ఘనత జగన్‌దేనన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బషీర్, సర్పంచ్ యద్దనపూడి ఆనంద జ్యోత్స్న, జడ్పీటీసీ వేల్పుల ప్రశాంతి, ఎంపిటిసి కర్ల రాధిక పాల్గొన్నారు.



ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పట్టణంలోని 7, 8 వార్డుల్లో మంగళవారం జరిగిన జగనన్న సురక్ష క్యాంపులో ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ పాల్గొని అర్హులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ధ్రువీకరణ పత్రాలు అందుకున్న లబ్ధిదారులు జగనన్న సుపరిపాలనను కొనియాడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరాం, ఏఈ ఫణి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మందుల పంపిణీలో నిర్లక్ష్యం

ప్రజాశక్తి-ఎ.కొండూరు: మందుల పంపిణీలో ఆరోగ్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో బాలలకు ఆరోగ్య సిబ్బంది పోలియో ఇంజక్షన్లు చేస్తున్నారు. పిల్లలకు జ్వరం జ్వరం వస్తే పారా సిటమాల్ సిరప్ వాడాలని ఇస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉంది. అయితే ఇటీవల చీమలపాడు గ్రామంలో అంగన్వాడీ కేంద్రం వద్ద పసిపిల్లలకు పోలియో ఇంజక్షన్లు వేశారు. ఆ సందర్భంలో ఎఎన్ఎం ఇచ్చిన సిరప్‌లపై ఎలాంటి వివరాలు లేకపోవడంతో అది చూసిన తల్లిదండ్రులు అవాక్కయ్యారు. మ్యానుఫ్యాక్చరింగ్, ఎక్స్‌పైరి తేదీలు లేకుండా సిరప్‌లు ఇస్తున్నారని, వాటిని వేస్తే పిల్లల పరిస్థితి ఏమిటని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఎ.కొండూరు పిహెచ్‌సి పరిధిలో ఉన్న గ్రామాల్లో ఆరోగ్య సిబ్బంది కొందరు నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తూ ప్రజలకు ప్రభుత్వ పరంగా ముఖ్యంగా గర్భిణులకు, బాలింతలకు అందాల్సిన మందులను సైతం సక్రమంగా అందించడంలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. దీనిపై ఉన్నతాధికారులు విచారించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



ఖాజా జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-భవానీపురం: రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ మాజీ డైరెక్టర్ షేక్ ఖాజా పుట్టినరోజు వేడుకలు మంగళవారం అభిమానులు సమక్షంలో ఘనంగా నిర్వహించారు. షేక్ ఖాజా ఫాలోవర్స్ షేక్ ఏజియస్, సయ్యద్ బజాన్ ఆధ్వర్యంలో భవానీపురం స్వాతి థియేటర్ రోడ్‌లో కేక్ కటింగ్, పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ ఎమ్.డి.రూహుల్లా, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా షేక్ ఖాజాకు దుశ్శాలువతో సత్కరించి పూలమాల వేసి పుష్పగుచ్ఛం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్, వైసీపీ నాయకులు ఎమ్.డి. ఇర్ఫాన్, ఎమ్.డి. కరీముల్లా, సయ్యద్ మన్సూర్, అడ్వకేట్ ఇంతియాజ్, ఖాదర్, అమితాబ్, సురేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఆత్మీయ సన్మానం

ప్రజాశక్తి-మైలవరం: చంద్రాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు గ్రామ సర్పంచ్ జొన్నలగడ్డ జ్యోతి, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు జొన్నలగడ్డ గంగాధరరావులు ఘనంగా సత్కరించారు. మంగళవారం సర్పంచ్ జ్యోతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో చంద్రాల గ్రామం నుంచి వివిధ ప్రాంతములకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులందరినీ బిసి ఎంపీపీ స్కూలు నందు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వరదా శ్రీను పాల్గొన్నారు.

కనీస వేతనం కోసం పారిశుధ్య కార్మికుల ధర్నా



ప్రజాశక్తి-కంచికచర్ల: గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులను పంచాయతీ సిబ్బందిగా గుర్తించి కనీస వేతనాలు అమలు చేయాలని గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు బెజ్జం భూషణం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిబిటియు ఆధ్వర్యంలో మంగళవారం కంచికచర్ల గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులు స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా చాలీచాలని జీతాలతో నిత్యం పారిశుధ్య కార్యక్రమాలు చేస్తూ రోగాల బారిన పడుతున్నారన్నారు. గ్రామ పంచాయతీ లలో టెండర్ విధానాన్ని రద్దు చేసి, ప్రస్తుతం పని చేస్తున్న కార్మికులను పంచాయతీ సిబ్బందిగా గుర్తించి కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రీన్ అంబాసిడర్‌లకు, పారిశుధ్య సిబ్బందికి ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. విజయనగరం జిల్లాలో ఆత్మహత్య చేసుకున్న పారిశుధ్య కార్మికుని కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియో చెల్లించి, ఆ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవో కార్యాలయంలో అధికారికి అందజేశారు.

బోనాలు సమర్పణ



ప్రజాశక్తి-వన్‌టౌన్: రానున్న ఎన్నికల్లో జనసేన గెలిచి పవన్ కళ్యాణ్ సీఎం కావాలని గంగానమ్మ ముత్యాలమ్మ వారిని ప్రార్థించినట్లు మైనార్టీ నాయకులు, జనసేన విజయవాడ నగర అధికార ప్రతినిధి, ఐజా గ్రూప్ చైర్మన్ షేక్ గయాజుద్దీన్ (ఐజా) చెప్పారు. మంగళవారం చిట్టినగర్ లంబాడీ పేట (కుండల బజార్)లో వేంచేసి ఉన్న గంగానమ్మ ముత్యాలమ్మ ఆలయ బోనాల జాతర వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బంజారాస్ కమిటీ సభ్యులు టి. మైనర్ బాబు, వారి బందం ఆహ్వానం మేరకు ఈ బోనాల జాతరలో ఐజా పాల్గొనగా ఆయనకు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గయాజుద్దీన్ మాట్లాడుతూ ఎంతో భక్తి ప్రపత్తులతో నిర్వహించుకునే ఈ బోనాలు జాతరకు ముస్లిం మైనార్టీ నాయకుడినైన తనను ఆహ్వానించటం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఆలమూరి సాంబశివరావు, మహేంద్రబాబు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-వన్‌టౌన్: మహిళల సమస్యల పరిష్కారం, చైతన్యం, ఉపాధి కోసం గత ఎనిమిది దశాబ్దాలుగా ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య అలుపెరగని పోరాటాలు కొనసాగిస్తోందని మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెన్మెత్స దుర్గాభవానీ చెప్పారు. మహిళా సమాఖ్య 53, 37 డివిజన్ల ప్రథమ మహాసభ మంగళవారం వన్‌టౌన్ లెనిన్ భవన్‌లో నిర్వహించారు. తొలుత ఎన్ఎఫ్ఐడబ్ల్యు పతాకాన్ని సీనియర్ నాయకురాలు కొరగంజి దుర్గాంబ ఆవిష్కరించారు. అనంతరం నూతన కమిటీని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. అధ్యక్షురాలిగా కొట్టు దుర్గ, ఉపాధ్యక్షురాలిగా పొట్లూరి నరసాయమ్మ, ప్రధాన కార్యదర్శిగా బంకా రూసీ లక్ష్మి, సహాయ కార్యదర్శిగా కొట్టు జ్యోతి, కోశాధికారిగా బండారి మరియమ్మ, కమిటీ సభ్యులుగా బి. నాని, ఆర్. లక్ష్మి, కె. దుర్గ, ఆర్. కాసులు, పి.సుజాత, కె. పద్మ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఓర్సు భారతి, పంచదార్ల దుర్గాంబ తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు అందజేత



ప్రజాశక్తి-గంపలగూడెం: రాష్ట్ర ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాలకు అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని తిరువూరు ఆర్డీవో పోయి ప్రసన్నలక్ష్మి తెలిపారు. సోమవారం మండలంలోని కనుమూరు, మేడూరు గ్రామాల్లో సచివాలయాలు వద్ద జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి హాజరైనారు. ఈ సందర్భంగా కనుమూరులో 640, మేడూరులో 595 వివిధ రకాల సర్టిఫికెట్లు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గతంలో రెవెన్యూ కార్యాలయానికి రోజులు తరబడి తిరగాల్సిన పనులకు నేడు ఒక్క పూటలో పనులు పూర్తవుతున్నట్లు తెలిపారు. అనంతరం కార్యాలయ పరిధిలో జరుగుతున్న వివిధ రకాల సేవలను పరిశీలించారు. ముఖ్యంగా గ్రామాల్లో కౌలు రైతు కార్డు జారీ విషయమై ప్రసన్న లక్ష్మి ముఖ్యమైన చర్యక తీసుకొని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి నాగరాజు, ఎంపీడీవో వైపీ రెడ్డి ఎంఈఓ పివిడిఎల్ నరసింహారావు, స్థానిక కార్యదర్శులు శివనాగమణి, బండి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పాఠశాలకు టేబుల్ వితరణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని తిరుమలగిరిలోని మండల పరిషత్ పాఠశాలకు ఆఫీస్ టేబుల్, చైర్ ను ఆర్యవైశ్య ప్రముఖులు, వితరణశీలి, వాసవి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఒరుగంటి వెంకటేశ్వర్లు కుమారుడు సాయిరామ్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం సుమారు రూ.10 వేలు విలువ గల చైర్, ఆఫీస్ టేబుల్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వి సిహెచ్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు టి.ప్రసాద్‌బాబు, సిహెచ్.చాముండేశ్వరి, కేవీ రత్నం పాల్గొన్నారు.

టిడిపి నాయకుల పాదయాత్ర




తిరువూరులో కాగడాల ప్రదర్శన

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు
టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర రెండు వేల కిలోమీటర్ల మైలురాయిని పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం రాత్రి సుబ్బాయిగూడెం గ్రామం నుండి పెనుగంచిప్రోలు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెట్టెం రఘురాం, శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, అధ్యక్షుడు చింతల సీతారామయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తిరువూరు: టిడిపి తిరువూరు ఇంచార్జ్ శావల దేవదత్తు ఆధ్వర్యంలో మండలంలోని మునుకుళ్ల అంకమ్మ దేవాలయం నుంచి సంఘీభావ పాదయాత్ర మంగళవారం నిర్వహించారు. అక్కడ నుండి తిరువూరు పట్టణంలోకి వచ్చిన పాదయాత్ర ప్యాక్టరీ సెంటర్లో ముగిసింది. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు వెదురు వెంకటనర్సిరెడ్డి, పట్టణ అధ్యక్షులు బొమ్మసాని మహేష్, నాయకులు గద్దె వెంకటేశ్వరరావు, తాళ్లూరు రామారావు, గడ్డి కష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. తెలుగు యువత ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి లోకేష్ పాదయాత్ర సంఘీభావంగా కాగడాల ప్రదర్శన తిరువూరు పట్టణంలో నిర్వహించారు.

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లిలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు సంఘీభావ పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పంలో ప్రారంభమైన యువగళం పాదయాత్ర 153 రోజులుగా 53 నియోజకవర్గాల్లో పూర్తి చేసుకుని రెండు వేల కిలోమీటర్ల మైలురాయిని చేరుకొందన్నారు. రాయలసీమలోని అన్ని జిల్లాల్లో ప్రజలు బ్రహ్మరథం పట్టారని నెల్లూరులో ఉత్సాహంగా సాగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ పరిశీలకులు ఎం. ధారూనాయక్, జువ్వా రామకృష్ణ, జంపాల సీతారామయ్య, కౌన్సిలర్లు చెన్నుబోయిన చిట్టిబాబు, చుట్టుకుదురు శ్రీనివాసరావు, కరిమికొండ శ్రీలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



గూడూరు మండలంలో జగనన్న సురక్ష

ప్రజాశక్తి - గూడూరు

గూడూరు మండలం కంచా కోడూరు సచివాల యంలో కంచా కోడూరు, మద్దిపట్ల, ఆకుమర్రు గ్రామాలకు సంబంధించి జగనన్న సురక్ష శిబిరం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గూడూరు మండల పరిషత్ అధ్యక్షులు సంగా మధుసూదనరావు పలువురు లబ్ధిదారులకు ధవీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వేముల సురేష్ రంగబాబు, స్టేట్ ఫైనాన్స్ డైరెక్టర్ కారుమంచి కామేశ్వరరావు, మండల ఆర్‌బికె చైర్మన్ పర్ణం.పెదబాబు, కంచాకోడూరు సర్పంచ్ కోళ్ళ హనుమంతరావు, మద్దిపట్ల సర్పంచ్ బత్తిన సరిత, ఎంపీటీసీలు కోళ్ళ వీర వెంకట బాలకష్ణ, నందం. నాగేశ్వరరావు, ఎంపిడిఓ సుబ్బారావు, తహశీల్దార్ విజయ ప్రసాద్, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - గన్నవరం

విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ కేసరపల్లి సబ్ స్టేషన్ పరిధిలో 11 కె.వి కేసరపల్లి టౌన్ ఫీడర్ మరియు 11 కె.వి కేసరపల్లి ఏజీఎల్ ఫీడర్.. బుధవారం ఉదయం 09:00 గంటల నుంచి మధ్యాహ్నం 13:00గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ సి పి డి సి ఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ పి.హరిబాబు గారు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు కేసరపల్లి మొత్తం ఏరియా. అప్పారావుపేట, అజ్జం పూడి, బుద్ధవరం. బూతుమిల్లిపాడు. జక్కులనెక్కలం జగనన్న కాలనీ. ప్రాంతాలలో సరఫరా నిలిపివేయబడును. కావున గహ వినియోగదారులు వ్యాపార వినియోగదారులు, పరిశ్రమ వినియోగ దారులు అందరూ సహకరించగలరని వారు కోరారు.



ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి - ఉయ్యూరు

జనాభా పెరుగుదల దేశ ప్రగతికి అవరోధమని, చిన్న కుటుంబం చింతలు లేని కుటుంబం, కుటుంబ నియంత్రణ పాటించి జనాభా పెరుగుదల అరికట్టాలని తెలియజేస్తూ ఉయ్యూరు, మండల పరిధిగ్రామాల్లో మంగళవారం వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. కాటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో కాటూరులో నిర్వహించిన ర్యాలీలో వైద్య అధికారి దీప పాల్గొని మాట్లాడారు. అమ్మాయి వివాహ వయస్సు 18 సంవత్సరాలు, అబ్బాయి వయస్సు 21 సంవత్సరాలు ఉండాలన్నారు. అధిక జనాభా దేశప్రగతికి అవరోధమని కుటుంబ నియంత్రణ పాటించి జనాభా పెరుగుదల అరికట్టాలన్నారు. కుటుంబ నియంత్రణ పాటించేందుకు అనేక పద్ధతులున్నాయని డాక్టర్ శివరామకష్ణ తెలియజేశారు. ఆరోగ్య విస్తరణ అధికారి పి.నాగార్జున బాబూరావు, రత్నాబాయి, శ్రీనివాసరావు, వైద్యఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. కడవకొల్లు, బోళ్లపాడు, ముదునూరు, కలవపాముల గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. ఉయ్యూరు అర్బన్ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ర్యాలీని నగరపంచాయతీ చైర్మన్ సత్యనారాయణ, కమిషనర్ వెంకటేశ్వరరావు ప్రారంభించారు. వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మలేరియా నివారణకు చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి - కలక్టరేట్ (కష్ణా)



జిల్లాలో డెంగ్యూ, మలేరియా వంటి కీటక జనిత వ్యాధుల నివారణకు తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ అపరాధజిత సింగ్, డిఆర్ఓ ఎం.వెంకటేశ్వర్లు జిల్లా అధికారులు క్షేత్రాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి జగనన్న సురక్ష,జగనన్నకు చెబుదాం, కీటక జనిత వ్యాధుల నియంత్రణ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమంలో భాగంగా జులై మాసాన్ని డెంగ్యూ వ్యతిరేక మాసంగా పాటిస్తూ జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఇంటింటి జ్వరాల సర్వే కార్యక్రమం ముమ్మరంగా జరుగుతుందన్నారు. డెంగ్యూ మలేరియా వంటి కీటక జనిత వ్యాధులు ప్రబలుటకు ముఖ్యంగా దోమలు కారణమన్నారు. వాటి పెరుగుదలను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గ్రామాలు పట్టణాల్లో పారిశుధ్యం పక్కాగా నిర్వహించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, జిల్లా పరిషత్ సీఈవో ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు సమన్వయంతో పనిచేసే దోమలు వద్ధి చెందకుండా గట్టి చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా ఏఎన్ఎంలు వెక్టర్ కంట్రోల్ హైజిన్ యాప్‌లో చూపిన సమస్యలను ఆయా పంచాయతీ కార్యదర్శులు వెంటనే స్పందించి పరిష్కరించాలన్నారు. ప్రతి శుక్రవారం జిల్లా అంతటా డ్రైడేగా పాటించేలాగా ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కలిగించాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్లో డి ఎం హెచ్ ఓ డాక్టర్ గీతా బాయి, జెడ్పి సీఈవో శ్రీ జ్యోతి బసు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రకు స్వాగతం

ప్రజాశక్తి – బంటుమిల్లి



టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 2 వేల కిలోమీటర్లకు చేరుకున్న సందర్భంగా మండలంలోని టిడిపి ఇన్చార్జి కాగిత కృష్ణ ప్రసాద్, నియోజకవర్గ పరిశీలకులు సాదరబోయిన ఏడుకొండలు పాశ్చాపురంలోని ఆంజనేయ స్వామి గుడిలో మంగళవారం పూజలు నిర్వహించారు. తదనంతరం పార్టీ జెండా ఎగురవేసి పాదయాత్రను ప్రారంభించారు. ఈ పాదయాత్ర మల్లేశ్వరం బంటుమిల్లి మీదుగా అంబేద్కర్ సెంటర్ వరకు సాగింది. ఈ సందర్భంగా కాగిత మాట్లాడుతూ యువగళం పాదయాత్ర నారా లోకేష్ బాబు జనవరి 27వ తారీఖున ఈ పాదయాత్రకు శ్రీకారం చుట్టారు ...ఈ రోజుకు 153 మూడు రోజులు, రెండు వేల కిలోమీటర్లు పూర్తి చేసుకుందని అన్నారు. ఈ సందర్భంగా లోకేష్ బాబుకి సంఘీభావంగా మేము పాదయాత్ర చేసినట్లు తెలిపారు. రాజమండ్రిలోని మహానాడులో మినీ మేనిఫెస్టోను టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు విడుదల చేశారని పేర్కొన్నారు. మహాశక్తి అనే పథకం ద్వారా మహిళలకు వరాల జల్లు, కురిపించారని, నిరుద్యోగ భతి, ఉద్యోగ కల్పన కల్పిస్తానని మాట ఇచ్చినట్లు చెప్పారు. రైతన్నకు సంవత్సరానికి 20 వేలు రూపాయలు చొప్పున ప్రోత్సాహం అందిస్తామన్నారని గుర్తుచేశారు. మహిళలకు సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వటానికి, అలాగే జిల్లాలో బస్సు ప్రయాణం ఉచితంగా చేయుటకు మహిళలకు వాగ్దానం చేయడం జరిగింది. భవిష్యత్తు గ్యారెంటీ ద్వారా ప్రజలందరికీ ఈ కార్యక్రమం మన నియోజకవర్గంలో ఇంటింటికి వెళ్లి తెలియజేయనున్నట్లు చెప్పారు. యువగళం పాదయాత్రకు సంఘీభావంగా అంబేద్కర్ సెంటర్‌లో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి బొల్లా వెంకన్న మండల పార్టీ అధ్యక్షులు వీరబాబు, ఒడుగు తులసీరావు శలపాటి వీరప్రసాద్ యక్కల శ్యామలయ్య, పోతన లక్ష్మీ నరసింహ స్వామి, ప్రధాన కార్యదర్శి శ్రీరం ప్రసాద్, బొర్ర కాశీ, పిన్నింటి రత్తయ్య, టిడిపి నాయకులు ఇల్లూరి లీలా కష్ణ రేవు గోపాలకష్ణ అంగర రంగనాథ్ సింగంశెట్టి శీను, నడకుదుటి ఆంజనేయులు, పెడన జడ్పిటిసి ఆర్జా నగేష్ రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు గోపు నాగబాబు, పార్లమెంట్ కార్యదర్శి కూనశాని చిన్నా, తదితర నాయకులు పాల్గొన్నారు.

నేడు పిహెచ్‌సికి ప్రారంభోత్సవం

ప్రజాశక్తి - ఉంగుటూరు (గన్నవరం)

అత్యాధునిక వసతులతో ప్రభుత్వ ఆసుపత్రి ఉండాలనే కొన్నేళ్ల నాటి ఉంగుటూరు మండల జనం కల బుధవారం తీరబోతోంది. రూ.1.20 కోట్ల రూపాయలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ నేడు ప్రారంభిస్తారు. అందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేసారు. ఐదేళ్ల క్రితం టిడిపి ప్రభుత్వంలో అప్పటి మంత్రి నారా లోకేష్ చేతులమీదుగా ఆసుపత్రి భవనానికి శంకుస్థాపన చేశారు. అప్పటినుంచి కాంట్రాక్టర్ వివిధ దశల్లో పనులు చేస్తూ బిల్లులు సకాలంలో రాని కారణంగా సగంలో పనులు ఆపేసి వెళ్లిపోయారు. ఆసుపత్రి భవనం పాత బిల్డింగ్‌లో ఉంటూ ఎప్పుడు కూలిపోతుందో తెలియక రోగులు, డాక్టర్లు, సిబ్బంది భయాందోళనలో గడుపుతున్నారు. కొత్త ఆసుపత్రిని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఉంగుటూరు మండల ప్రజలు ఎమ్మెల్యే వల్లభనేని వంశీని కోరారు. ఈ నేపథ్యంలో ఆయన ప్రత్యేక దష్టి పెట్టి అధికారులతో మాట్లాడి పనులు పూర్తి అయ్యేలా కషి చేశారు. డాక్టర్లకు అవసరమైన గదులు, ఫార్మాసిస్ట్ గది, ఆపరేషన్ థియేటర్, రోగులు ఉండడానికి గదులు, సిబ్బంది ఉండడానికి అవసరమైన గదులు పూర్తిస్థాయిలో నిర్మాణం చేశారు. ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో ఆసుపత్రిని ప్రజలకు అంకితం చేయాలని తలంచిన వంశీ ఎట్టకేలకు సక్సెస్ అయ్యారు. ఉంగుటూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనానికి ప్రారంభోత్సవ కార్యక్రమం ఉదయం 11 గంటలకు జరుగుతోంది. ఉంగుటూరు పరిసర గ్రామాల ప్రజలు సంవత్సరాల తరబడి ఎదురుచూస్తున్న వైద్యసహకార కలలు సాకారం కాబోతున్నాయని జనం చెబుతున్నారు.

మైత్రీ ఫౌండేషన్ చేయూత

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్



స్థానిక గొడుగుపేటలో నివసిస్తూ వంటమెస్త్రిగా జీవనం సాగిస్తున్న దేశి శివకష్ణ మే 24 వ తేదీ రోడ్డు ప్రమాదంలో మతి చెందాడు. కుటుంబ యజమాని చనిపోవడంతో భార్య కనకదుర్గ ఇద్దరు చిన్న పిల్లలు దిక్కుతోచని స్థితిలో ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న మైత్రీ ఫౌండేషన్ మంగళవారం 3 నెలలు సరిపడా నిత్యావసరాలు, రూ 4 వేలు ఆర్థిక సాయం అందించారు. అంతేకాక ఇద్దరు చిన్నారుల చదువులకు భవిష్యత్తులో అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం మైత్రీ ఫౌండేషన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాల ఆర్థిక ప్రగతికి కృషి

ప్రజాశక్తి - చల్లపల్లి

రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద కుటుంబాలు ఆర్థిక ప్రగతి సాధించేందుకు కషి చేస్తోందని ఎంపీడీఓ సీహెచ్ చిన రాట్నాలు అన్నారు. చల్లపల్లి మండలం వక్కలగడ్డ గ్రామ సచివాలయంలో సర్పంచ్ వల్లూరు ఉమా అధ్యక్షతన జగనన్న సురక్ష సభ మంగళవారం జరిగింది. ఈ సభలో వివిధ దరఖాస్తుదారులకు ఉచిత సర్టిఫికెట్లు అందచేశారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో 500 దరఖాస్తులు రాగా 439 సర్టిఫికెట్లు అందచేశారు. మండలంలో అత్యధిక సర్టిఫికెట్లు అందించిన సిబ్బందిని ఎంపీడీఓ అభినందించారు. ఈ కార్యక్రమంలో డీటీ కుమార్, ఎంపీటీసీ సభ్యురాలు మట్టా కోమలి, పీఏసీఎస్ చైర్మన్ హనుమానుల సురేంద్రనాధ్ బెనర్జీ, సీనియర్ అసిస్టెంట్ ఘంటసాల కష్ణమోహన్, ఈఓఆర్డీ బూరేపల్లి అశోక్, పంచాయతీ ఈఓ పిట్టి రాంబాబు, వీఆర్వోలు కుంభా నాంచారయ్య, మట్టా ఆంజనేయులు, వైసీపీ జిల్లా నాయకురాలు బొందలపాటి లక్ష్మి, ఫుడ్ కమిటీ డైరెక్టర్ కుందేటి కోటేశ్వరరావు, ఏఎంసీ డైరెక్టర్ మోతుకూరి కొండలు, పంచాయతీ వార్డ్ సభ్యులు, పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

జగనన్న సురక్షకు స్పందన

ప్రజాశక్తి - గుడివాడ

రాష్ట్రంలోని పేద బడుగు బలహీన వర్గాలకు అనుకూలంగా ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైసీపీ ప్రభుత్వ పాలన సాగుతుందని మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ అన్నారు. మంగళవారం స్థానిక 24వ వార్డులోని సచివాలయ పరిధిలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో వైసిపి నాయకులు ముళ్ళపూడి శ్రీనివాస చక్రవర్తితో కలిసి మున్సిపల్ కమిషనర్ మురళీకష్ణ పలు దరఖాస్తులను అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రజలు ఎవరి దగ్గరికి వెళ్లి అడగాల్సిన అవసరం లేకుండానే, ప్రభుత్వ సేవలు అందించేలా ముఖ్యమంత్రి చర్యలు తీసుకున్నారన్నారు. అనతరం 11 రకాల ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయాల కన్వీనర్లు వార్డు నాయకులు వీరిశెట్టి నరసింహరావు, వెంపల అప్పారావు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, సచివాలయం సిబ్బంది, పాల్గొన్నారు.

మణిపూర్‌లో శాంతి కోసం కొవ్వొత్తులతో ప్రదర్శన

ప్రజాశక్తి - గుడివాడ

ప్రంప చం మంత మణిపూర్‌లో జరు గుతున్న దమన కాండను ఖడిస్తు నప్పటికీ మన కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్షంగా వ్యవహరరిచండం వల్ల మణిపూర్‌లో ఇప్పటికి 500 మంది ప్రాణలు కోల్పోయారని వారి అత్మకు శాంతి చేకురాలని వైసీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి కెజెవి విక్టర్‌పాల్ అధ్వర్యంలో కొవ్వొత్తులతో శాంతి కోసం ప్రదర్శన చేశారు. మంగళవారం స్థానిక పుల్‌గాస్పెల్ చర్చిలో వైసీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ పట్టణ వైసీపీ అధ్యక్షుడు ఏలేటి విలియంజోషి, పుల్ గాస్పెల్ చర్చి బిషప్ అప్పికట్ల జాషువలతో కలిసి వైసీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి విక్టర్‌పాల్ మాట్లాడుతూ మణిపూర్‌లో కొంతమంది ట్రైబుల్స్‌తో కుట్రలు పన్ని క్రైస్తవ చర్చిల్, క్రైస్తవులపై దాడులు చేయడం బాధాకరమన్నారు. ఇప్పటికే మణిపూర్‌లో సుమారు 500 మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. కేంద్రప్రభుత్వం ఈ విషయాన్ని పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని విమర్శించారు. మన రాష్ట్రంలో క్రైస్తవుల కోసం ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి చేస్తున్న కృషి మరువలేనిదన్నారు. మణిపూర్‌లో మృతి చెందిన వారి అత్మకు శాంతి కలగాలని కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ నాయకులు పాస్టర్లు జి.శ్యామ్‌బాబు, మాచర్ల రాజు, మైలవరపు ఆనంద్. కోదమల ఏలీజా, పి.ఆర్ దీక్షితులు, తదితరులు పాల్గొన్నారు.



గొడవర్రు ఫిషర్‌మెన్ సొసైటీలో సభ్యత్వం కల్పించాలి

ఎడిఒకు కెవిపిఎస్, కౌలు రైతు సంఘం నేతల వినతి

కంకిపాడు : కృష్ణాజిల్లా కంకిపాడు మండలం గొడవర్రు గ్రామంలోని ది గొడవర్రు ఫిషర్‌మెన్ కో ఆపరేటివ్ సొసైటీ (రిజిష్టర్ నెంబరు 1265) సభ్యత్వానికి సుమారు 100 వద్ద డబ్బులు కట్టించుకుని సభ్యత్వం ఇవ్వడంలేదని ఫిషరీస్ ఎడిఒకు కెవిపిఎస్ కంకిపాడు మండల కార్యదర్శి యంత్రిపల్లి ప్రసాద్, ఎపి కౌలు రైతు సంఘం కంకిపాడు మండల కార్యదర్శి వెంట్రప్రగడ మరియదాసు ఫిర్యాదు చేశారు. నాలుగేళ్ల క్రితం ఈ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులుగా కొప్పల భాస్కరరావు, కురగంటి గంగాధరరావు ఉన్నారని, ఆ సమయంలో నూతన సభ్యులను చేర్చుకునేందుకు తీర్మానించినట్లు గ్రామంలో మైక్ ప్రచారం చేశారని, దీంతో తమతోపాటు సుమారు 100 మంది వరకు సభ్యత్వ ఫీజు చెల్లించి రసీదులు కూడా పొందామని ఫిర్యాదులో పేర్కొన్నారు. కానీ ఇప్పటి వరకు తమకు ఏవిధమైన సభ్యత్వం ఇవ్వలేదని వివరించారు. ఈ విషయమై తాము సంబంధిత అధికారులకు ఇప్పటికే పదిసార్లు ఫిర్యాదు చేశామని, కానీ ఏ విధమైన ఫలితం లేదని పేర్కొన్నారు. వారం రోజుల్లో తమకు సదరు సంఘంలో సభ్యత్వం కల్పించకపోతే ఎడిఒ కార్యాలయం వద్ద ధర్నా చేస్తామని హెచ్చరించారు.

16న కుసుమ ధర్మన్న సాహిత్యసేవా పురస్కార సభ

ప్రజాశక్తి - విజయవాడ : కుసుమ ధర్మన్న సాహిత్యసేవా పురస్కారాన్ని ఈనెల 16వ తేదీ ఉదయం 11 గంటలకు నవమల్లెతీగ మాసపత్రిక సంపాదకుడు, నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి కలిమిశ్రీకి ప్రదానం చేయనున్నారు. ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో వేముల హజరత్తయ్య గుప్తా అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు, సంస్కృత అకాడమీ ఛైర్‌పర్సన్ డాక్టర్ నందమూరి లక్ష్మీపార్వతి, కేంద్రసాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత గోరటి వెంకన్న, సినీ గేయరచయిత డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ, ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు పాల్గొంటారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ఎంఎల్ఎ కైలే కార్యాలయంలో వినతిపత్రం సమర్పించిన యూనియన్ నేతలు


వినతిపత్రం అందజేస్తున్న భవన నిర్మాణ కార్మిక సంఘం, సిఐటియు నేతలు

పామర్రు : భవన నిర్మాణ సంక్షేమ బోర్డును కాపాడాలని, సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరుతూ పామర్రు ఎంఎల్ఎ కైలే అనిల్ కుమార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) పిలుపుమేరకు ఈ కార్యక్రమం చేపట్టారు. 2009లో ప్రారంభమైన భవనిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకాలన్నీ నిలిచిపోయాయని వినతిపత్రంలో పేర్కొన్నారు. సంక్షేమ బోర్డు నిధుల్లో ప్రభుత్వం పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు రూ.450 కోట్లు, వైఎస్ఆర్ బీమాకు రూ.830 కోట్లు మళ్లించిందని పేర్కొన్నారు. కానీ కార్మికులకు ఇవ్వాల్సిన క్లయిమ్‌లను మాత్రం ఇవ్వడంలేదని పేర్కొన్నారు. ఇసుక పాలసీ, కరోనా పేరుతో బిల్డింగ్ మెటీరియల్ రేట్లు పెరగటంతో బిల్డింగ్ రంగంలో పనిచేసే కార్మికులకు పనులు లేకుండా పోయాయని, దీంతో ఆదాయం లేక కుటుంబ ఖర్చులకు కూడా కార్మికుల సతమవుతమవుతున్నాని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు నిత్యావసర సరుకులు, గ్యాస్, పెట్రోలు, డీజిల్ తదితర ధరలు పెరుగుదలతో కుటుంబం గడవడమే కష్టంగా మారిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మెమో నెంబర్ 1214 రద్దుచేసి సంక్షేమ బోర్డు పథకాలు అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న క్లైమ్లను వెంటనే విడుదల చేయాలని, మళ్లించిన నిధులు రూ.1280 కోట్లను బోర్డుకు జమ చేయాలని, 60 ఏళ్లు నిండిన కార్మికులూ విధుల్లో ఉన్నంతకాలం పథకాలను కొనసాగించాలని, వారు ఎప్పుడు చనిపోయినా పరిహారం చెల్లించి వారి కుటుంబాలను ఆదుకోవాలని వినతిపత్రంలో కోరారు. ఈకార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు వేము పెదబాబు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఒ.గంగాధర్ ప్రసాద్, యూనియన్ మండల అధ్యక్షులు చొప్పకట్ల రమేష్, నాయకులు అర్జా శ్రీహరి, కాకి రాజశేఖర్, అల్లాభక్షు, వేము వెంకటేశ్వరరావు, సంసద్ ఆలీ, ఐ.రాజు. ముళ్ళపూడి విల్సన్, కె.నాగభూషణం, మన్నే శ్రీను, కె రఘు. వెంకట్, రాజేష్, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

గ్యాస్ సిలెండర్ పేలి సామాగ్రి ధ్వంసం


పేలుడు జరిగిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న బాబూరావు, మురహరి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మొగల్రాజపురం బందీలదొడ్డి సమీపంలో అద్దెకు ఉంటున్న బండ్రెడ్డి సత్యనారాయణ ఇంట్లో సోమవారం అర్ధరాత్రి పెద్ద శబ్ధంతో గ్యాస్ సిలెండర్ పేలింది. దీంతో సత్యనారాయణ ఇంటితోపాటు పక్క పోర్షన్లో అద్దెకుంటున్న ఇంకొల్లు కాటంరాజు, ఆ ఇంటి యజమానికి చెందిన ఇళ్లల్లో విలువైన సామాగ్రి ద్వంసమయ్యాయి. కాటంరాజు రెండో కుమారుడు ప్రశాంత్ కాలిపై గోడరాళ్లు పడడంతో గాయపడ్డాడు. ముగ్గురికీ లక్షల రూపాయల్లో నష్టం వాటిల్లింది. సంఘటన ప్రదేశాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, విజయవాడ తూర్పు సిటీ కమిటీ సభ్యులు మురహరిరావు, శ్రీనివాసరావు, టిడిపి నాయకులు దోమకొండ రవి, సతీష్ చంద్ర, పెనుగొండబాబు, మాజీ కార్పొరేటర్ దోమకొండ జ్యోతి, రత్నకుమార్, వైసిపి నాయకులు కుటుంబరావు, వడ్లమూడి సంపత్, చోడవరపు రవి, కత్తుల రవి, పరసా కష్ణ, సిపిఐ నగర నాయకులు అప్పరబోతు రాము, పూసర్ల లక్ష్మణ, సామాజిక కార్యకర్త పరసా సుమన్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు విజయ్, పరసా కిరణ్ తదితరులు సందర్శించి బాధితులను పరామర్శించారు. నష్టపోయిన కుటుంబాలకు గ్యాస్ కంపెనీ వారు బీమా ద్వారా నష్టపరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

ఫుట్‌పాత్ నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి - విజయవాడ : అభివద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ స్పష్టం చేశారు. మంగళవారం ఎంజి రోడ్డులోని దూరదర్శన్ కార్యాలయం వద్ద జరుగుతున్న కారిడార్ ఫూట్ పాత్ నిర్మాణ పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ నిర్మాణ పనుల పురోగతిని అంచనా వేసి, నిర్మాణ నిబంధనలను పాటించాలని ఆదేశించారు.

మొదటి పేజీ తరువాయి


మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ సామినేని ఉదయభాను

కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ వైద్యం

ఆర్థోపెడిక్స్ ఒపి, జనరల్ మెయిల్ ఓపెన్, ఇసిజి అల్ట్రాసౌండ్‌ల్యాంబ్, సర్జికల్ ఓపి తదితర విభాగాలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ సామినేని అధ్యక్షతన సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన సభలో మంత్రి రజిని మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండే ఫ్యామిలీ ఫిజీషన్ ద్వారా వైద్యసేవలను అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. వైద్య ఆరోగ్య శాఖలో వైద్యులు, పారామెడికల్ సిబ్బంది కొరత లేకుండా నియామకాలు చేపట్టామన్నారు. నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 121 పిహెచ్‌సిలు, 42 ఏరియా ఆస్పత్రుల ఆధునీకరణకు రూ.1,223 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. వైఎస్సార్ విలేజ్ హెల్త్ సెంటర్లు, జిల్లా ఆస్పత్రులు, ఏరియా ఆస్పత్రులు, అర్బన్ హెల్త్ సెంటర్ల ద్వారా ప్రజలకు వైద్య సేవలను అందుబాటులో ఉంచామన్నారు. జిల్లాలో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు అవసరమైన చోట డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు.

ఇచ్చిన హామీని సిఎం నెరవేర్చారు

ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ సామినేని ఉదయభాను

ప్రభుత్వ విప్, స్థానిక ఎంఎల్ఎ సామినేని ఉదయభాను మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చినహామీమేరకు రూ.3 కోట్ల నాబార్డు నిధులతో జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రి రూపురేఖలను పూర్తిగా మార్చేశామన్నారు. 20 పడకల నుండి 50 పడకల ఆస్పత్రిగా ఆధునీకరించి అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. పైఅంతస్తు ఏర్పాటుచేసి సుశాల ప్రదేశంలో వివిధ విభాగాలను ఏర్పాటు చేశామన్నారు. గతంలో ఉన్న ఇద్దరు డాక్టర్ల సంఖ్యను 11కు పెంచామన్నారు. ఆధునిక వైద్య పరికరాలను ఏర్పాటు చేశామన్నారు. వీటితోపాటు పట్టణ పరిధిలో మరో రెండు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లను ప్రారంభించడం హర్షణీయమన్నారు. టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, దీనిలో భాగంగా ఇప్పటికే భూ యజమానులకు చెల్లింపులు పూర్తి చేశామని, త్వరలో పంపిణీ చేపట్టనున్నామని తెలిపారు. కలెక్టర్ డిల్లీరావు పూర్తి సహకారాన్ని అందిస్తూ త్వరగా కోర్టు కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారన్నారు. కోటి రూపాయలతో చేపట్టిన బస్టాండ్ నిర్మాణ పనులు త్వరలో పూర్తి కానున్నాయని చెప్పారు. ప్రభుత్వాస్పత్రిలో ఎనస్థేషియా, ఆర్థోపిడెక్, ఇఎన్‌టి, ఆప్తమాలజీ, నెప్రాలజీ వంటి నిపుణులు అందుబాటులో ఉంటారన్నారు. కోటి రూపాయలతో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ద్వారా కిడ్నీ రోగులకు సేవలందిస్తున్నామన్నారు. పట్టణంలోని స్థానిక చెరువును సిఎస్ఆర్, డిఎంఎఫ్ నిధులు రూ.3 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. అనంతరం మరో ఇద్దరు డాక్టర్లను నియమించాలని, బ్లడ్ బ్యాంకును ఏర్పాటు చేయాలని కోరుతూ మంత్రి రజినికి వినతిపత్రం అందజేశారు. కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండడంతోపాటు సదరం క్యాంపులు కూడా ఇక్కడే నిర్వహించుకునే వెసులుబాటు కలుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ యువ నాయకులు సామినేని వెంకటకష్ణ, కెడిసిసి బ్యాంక్ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు, వైస్ ఛైర్మన్లు తుమ్మల ప్రభాకర్, హఫీజున్నిసా ఫిరోజ్ ఖాన్, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ ముత్తినేని విజయ శేఖర్, వైద్య విధాన పరిషత్ జాయింట్ కమిషనర్ డాక్టర్ పి.సరళమ్మ, డిఎంహెచ్ఒ డాక్టర్ ఎం.సుహాసిని, డిసిహెచ్ఎస్ డాక్టర్ జి.స్వప్న, మెడికల్ ఆఫీసర్ ఆళ్ల హరీష్, ఎపిఎంఎస్ఐడిసి ఇఇ ఎం.లింగయ్యనాయుడు, మోగా ఇంజనీరింగ్ ప్రాజెక్టు మేనేజర్ ఎం.వీరారెడ్డి, స్థానిక వార్డు కౌన్సిలర్ పి.రోశయ్య, ప్రసాద్ బాబు, పార్టీ పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ, యువజన విభాగం అధ్యక్షులు ఆవాల భవానీ ప్రసాద్, సీనియర్ నాయకులు వేల్పుల రవికుమార్, ఆస్పత్రి అభివద్ధి కమిటీ సభ్యులు కటారి హరిబాబు, పలువురు డైరెక్టర్లు, జడ్‌పిటిసిలు, ఎంపిపిలు, మండల పార్టీల అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

విస్తృత మద్దతు

బిఎస్‌ఎన్ఎల్ రిటైర్డ్ ఉద్యోగ సంఘం నాయకులు ఎన్ఎస్‌సి బోస్, ఎల్ఐసి నాయకులు కళాధర్, షాపు ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు జి.వెంకటేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.వెంకటేశ్వరరావు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జి.నటరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె.కళ్యాణ్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి నరసింహారావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, కోశాధికారి ఎం.శ్రీనివాసరావు, యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు టి.గజలక్ష్మి, ఎన్‌సిహెచ్ సుప్రజ, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ ఎ.కమల, ఐద్వా జిల్లా కార్యదర్శి కె శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

మచిలీపట్నంలో జరిగిన ధర్నాలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై.నరసింహారావు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్.రఘు, యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నిర్మల జ్యోతి, ఎ.రమాదేవి, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు సిహెచ్.రాజేష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, కౌలు రైతు సంఘం నాయకులు శీలం నారాయణ, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు చౌటపల్లి రవి, ఎల్ఐసి ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి కిషోర్ కుమార్, పోస్టల్ యూనియన్ నాయకులు సాంబశివరావు, కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు దేవేంద్ర, ఆవాజ్ నాయకులు ఎం.డి.యునెస్, సిఐటియు మచిలీపట్నం కార్యదర్శి సిహెచ్.జయరావు, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు కుమారి, స్వరూప, కిరణ్మయి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కెవి.గోపాల్ రావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం.పోలినాయుడు, కరీముల్లా, జిల్లా కోశాధికారి బి.సుబ్రహ్మణ్యం, పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు కొడాలి శర్మ, పాల్గొని సంఘీభావం తెలిపారు.

45 మంది స్మగ్లర్ల అరెస్టు

నమోదు చేసి 317 మందిని అరెస్ట్ చేశారు. 497.690 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. 78 మందిపై షీట్లు ఓపెన్ చేశారు. మాదక ద్రవ్యాల నివారణకు ప్రత్యేక బందాలతో తనిఖీలు ముమ్మరం చేసినట్లు ఎస్‌పి తెలిపారు. అలాగే మాదకద్రవ్యాల వల్ల కలిగే పర్యవసానలపై పాఠశాలలు, కళాశాలలు, బహిరంగ ప్రదేశాల్లో అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ఎక్కడైనా గంజాయి విక్రయిస్తున్నట్లు తెలిస్తే నేరుగా జిల్లా ఎస్పీ 9440796400, జిల్లా ఏఎస్పీ 9440796401 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లల నడవడిక, పాకెట్ మనీ ఖర్చు, స్నేహితులపై ఎల్లవేళలా నిఘా ఉంచాలని, పెడత్రోవ పట్టకుండా జాగ్రత్త వహిం చాలని సూచించారు.

ఉంగుటూరులో ముగ్గురు అరెస్టు

గన్నవరం : మండల కేంద్రమైన ఉంగుటూరులోని డంపింగ్ యార్డ్ వద్ద సుమారు 3.4 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని గరిసెపల్లి మారుతాత్మజ్ అలియాస్ మారుతీ, గరిసెపల్లి శ్రీ రామ్, మానికొండ దినేష్‌లను అరెస్టు చేశారు.

పాఠశాలల అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్



ప్రజాశక్తి - కలక్టరేట్ (కష్ణా)

జిల్లాలో గుర్తించిన డ్రాప్ అవుట్స్ విద్యార్థులను బడిలో చేర్పించడంతో పాటు, వారు రెగ్యులర్‌గా పాఠశాలలకు హాజరయ్యేలా కౌన్సిలింగ్ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ నాడు - నేడు, సుస్థిరాభివద్ధి లక్ష్యాలు తదితర అంశాలపై కలెక్టరేట్లో సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో (జిఈఆర్) నూరు శాతం సాధించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు లక్ష్య సాధనలో సమస్యలు పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా గుర్తించిన బడి బయట పిల్లలను బడిలో చేర్పించడం జరుగుతోందని అన్నారు. అయితే కొంతమంది పిల్లలు రెండు మూడు రోజులు బడికి హాజరై తదుపరి గైర్హాజరు కావడం వల్ల జి ఈ ఆర్ తగ్గడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని అన్నారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే డ్రాప్ అవుట్ పిల్లలు రెగ్యులర్‌గా బడికి హాజరయ్యేలా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు వారిపై ప్రత్యేక శ్రద్ధ కనపరచి అవసరమైన కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు. జగనన్న విద్యా కానుక కింద జిల్లాలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు బెల్టు, షూస్ స్కూల్ బ్యాగ్ వంటి 11 రకాలైన ఐటమ్స్‌తో కూడిన జగనన్న విద్యా కానుక కిట్లు నూరు శాతం పంపిణీ జరిగిందన్నారు. డిజిటల్ విద్యా బోధనలో భాగంగా జిల్లాలో 230 పాఠశాలల్లో 729 తరగతి గదుల్లో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్, 257 స్మార్ట్ టీవీలు నూరు శాతం ఇన్స్టాల్ చేయడం జరిగిందన్నారు. ఏర్పాటు చేయబడిన పరికరాలు వినియోగంపై జిల్లాలో 4500 మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు. వాటిని నూరు శాతం వినియోగించేలా చూడాలన్నారు. 2022-23 సం. జిల్లాలో 1.29 లక్షల మంది లబ్ధిదారులకు అమ్మ ఒడి పథకం కింద లబ్ధి చేకూర్చినట్లు తెలిపారు. జగనన్న గోరుముద్ద అమలులో ఎక్కడైనా లోపాలు జరిగితే సహించమని, పక్కాగా అమలు అయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఎంఈఓ లు పాఠశాలలు విజిట్ చేయాలని, మధ్యాహ్న భోజన పథకం అమలు ఎక్కడ లోపాలు లేకుండా పర్యవేక్షించాలన్నారు. నాడు నేడు మొదటి దశలో జిల్లాలో 587 పాఠశాలల్లో 102.76 కోట్లతో మౌలిక వసతులు అభివద్ధి పరిచినట్లు, రెండో దశలో 488 పాఠశాలల్లో 180 కోట్లతో మౌలికవసతుల అభివద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. మొదటి దశలో మిస్సయిన మౌలిక వసతుల అభివద్ధి పనులు నాడు నేడు ఫేజ్ 2 ఏ కింద 587 పాఠశాలల్లో 9 కోట్లతో చేపట్టినట్లు తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా జిల్లాలో నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ (ఎన్ సి డి) సర్వే 82 శాతం నిర్వహించినట్లు ఈ సర్వేలో ఏఎన్ఎంలు ఇంటింటికి వెళ్లి హైపర్ టెన్షన్ మధుమేహం వంటి వ్యాధులు గల వారిని గుర్తించి వారికి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స అందించడం లక్ష్యం అన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం అమలుకు సంబంధించి కలెక్టర్ సమీక్షిస్తూ నెలలో ప్రతి గ్రామం రెండుసార్లు వైద్య బందం సందర్శించేలా అందర్నీ కవర్ చేసే లా చర్యలు తీసుకోవాలన్నారు. డిఆర్ఓ ఎం వెంకటేశ్వర్లు, డీఈవో తాహెరా సుల్తానా, డి ఎం అండ్ హెచ్ వో డాక్టర్ గీతాబాయి, ఐసిడిఎస్ పిడి ఎస్ సువర్ణ, డి ఎల్ డి వో సుబ్బారావు కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ బి శివ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాగపట్నం - మొవ్వ రోడ్డు అభివృద్ధికి రూ.12.50 కోట్లు మంజూరు

ప్రజాశక్తి - మొవ్వ

పామర్రు మొవ్వ ఆర్అండ్‌బి రహదారి అభివృద్ధి పనులకు ఎట్టకేలకు మోక్షం కలగనుంది. పాలకులను, అధికారులను విమర్శలపాల్జేసిన రహదారి దుస్థితిని పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్‌తో కలిసి మచిలీపట్నం ఆర్ అండ్ బి ఈ ఈ. ఏ శ్రీనివాస్, డి ఈ శ్రీనివాసరావు, ఏఈ ఎస్ రాజశేఖర్ మంగళవారం పరిశీలించారు. అనంతరం శాసనసభ్యులు విలేకరులతో మాట్లాడుతూ పామర్రు మండలం నాగపట్నం నుంచి మండల కేంద్రమైన మొవ్వ న్యాయస్థానం వరకు రహదారి అభివృద్ధికి రూ.12..50 కోట్లు మంజూరయ్యాయన్నారు. టెండర్లు ఖరారు అయి పనులు ప్రారంభించేటప్పటికీ నెలరోజులు పట్టే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో ప్రజల ఇబ్బందులు తొలగించడానికి శిథిలమైన రహదారిని గోతులు పూర్తవడానికి రూ.20 లక్షల వ్యయంతో పనులను బుధవారం నుంచి ప్రారంభించగలమన్నారు. అవనిగడ్డ నియోజకవర్గంలోని కొడాలి నుంచి చల్లపల్లి వరకురూ.14 కోట్లు మంజూరైనట్లు ఈఈశ్రీనివాస్ తెలిపారు. వీరితోపాటు మొవ్వ సర్పంచ్ తూము పూర్ణచంద్రరావు, ఎంపీపీ కొండేటి ఇందిర, జడ్పిటిసి రాజులపాటి పార్వతి,తదితరులు పాల్గొన్నారు.

బస్సులో యువతి మృతి

ప్రజాశక్తి - గన్నవరం

ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ఓ యువతి గుండెపోటుతో మృతి చెందిన సంఘటన స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో మంగళవారం చోటు . చేసుకుంది. వివరాలిలా వున్నాయి. ఏలూరు సమీపంలోని నాయుడుపాలెంకు చెందిన షేక్ షాకీరా(22) కొంత కాలంగా హృద్రోగ సమస్యతో బాధపడుతుంది. ఇటీవల విజయవాడలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ఆమెకు గుండెకు సంబంధించి స్టంట్ కూడా వేశారు. ఈ నేపథ్యంలో ఆస్పత్రిలో చెకప్ నిమిత్తం తన పిన్నిని వెంట తీసుకుని ఏలూరు నుండి నాన్స్టాప్ బస్సులో విజయవాడ బయలుదేరింది. గన్నవరం సమీపంలోకి రాగానే ఆయాసంగా ఉందని చెప్పిన షాకీరా కొద్దిసేపటికే గుండెపోటుతో కుప్పకూలిపోయి మృతి చెందింది. దీంతో డ్రైవర్ బస్సును స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద నిలిపివేసి ఇతర ప్రయాణికులను మరో బస్సులో విజయవాడ తరలించారు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు గన్నవరం బస్టాండ్ వద్దకు చేరుకుని షాకీరా మృతదేహాన్ని స్వగ్రామం తరలించారు.

ఎంఎల్ఎ కైలే కోసం కష్టపడతా: చీకుర్తి

ప్రజాశక్తి - పెదపారుపూడి మండలం



పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ కోసం అన్ని విధాలుగా కష్టపడతానని పామర్రు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పెదపారుపూడి మండలం వెంట్రప్రగడ గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చీకుర్తి వరప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వెంట్రప్రగడ జగనన్న కాలనీలో మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇంటి స్థలాలు ఇచ్చినప్పటికీ అనేక కారణాల వలన గహ నిర్మాణం లబ్ధిదారులు ప్రారంభించలేక పోతున్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులు అనేక పర్యాయాలు లబ్ధిదారులతో సమావేశమై అవగాహన కల్పించడం జరిగింది. మండలంలోని వెంట్రప్రగడ గ్రామంలో అర్హత ఉన్న వ్యక్తులకు సుమారు 530 ఇంటి స్థలాలు పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ చేతుల మీదుగా పట్టాలు అందించడం జరిగిందని ఆయన వివరించారు. 380 మందికి ఇంటిని నిర్మించుకోవడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని అన్నారు. ప్రస్తుతం 145 ఇల్లు వివిధ స్థాయిలలో నిర్మాణంలో ఉన్నాయని ఆయన అన్నారు. పార్టీకోసం, ప్రభుత్వంకోసం, ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ కోసం జగనన్న కాలనీలో ప్రభుత్వం అందించే పూర్తి సబ్సిడీ రూ 1,80,000లతో కాంట్రాక్ట్ తీసుకుని అటు ప్రభుత్వానికి ఇటు లబ్ధిదారులకు మేలు జరిగే విధంగా నిర్మాణం చేపట్టి నూరు శాతం నిర్మాణం పూర్తిచేసి లబ్ధిదారులకు అందించగలనని ఆశాభావం వ్యక్తం చేశారు. జగనన్న కాలనీలో ప్రస్తుతం రోడ్లు, విద్యుత్, నీరును, జగనన్న కాలనీలో ఇంటి నిర్మాణం కోసం సంబంధిత అధికారులు ఏర్పాటు చేస్తే జాతీయ గహ నిర్మాణ ఆవిర్భావ దినోత్సవం రోజుకు అనగా 2024 జూలై 5వ తేదీ లోపు నూరు శాతం జగనన్న కాలనీలో పక్కా ఇల్లు నిర్మిస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. మెయిన్ రోడ్ నుండి జగనన్న కాలనీ వరకు రూ 20 లక్షల నిధులు వెచ్చించి డొంక మట్టి రోడ్డును జీఎస్పీ రోడ్డుగా శాసనసభ్యులు నిర్మించడం వలన లబ్ధిదారులు ఇళ్లను నిర్మించుకోవడానికి ముందుకు వచ్చారని చీకుర్తి వివరించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

'యువగళం'నకు సంఘీభావంగా పాదయాత్ర

ప్రజాశక్తి - పెదపారుపూడి



టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర 2000 కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా మండల కేంద్రమైన పెదపారుపూడి సెంటర్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి గురువిందగుంట అంబేద్కర్ విగ్రహం వరకు సంఘీభావ పాదయాత్ర ఆ పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా కుమార్ రాజా మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టిడిపిని ఆదరించాలన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే యువగళం స్ఫూర్తితో యువతకు నిరుద్యోగ భతి, బీసీలకు రక్షణ చట్టం, మహిళలకు అమ్మకు వందనంలో భాగంగా ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి రూ15000లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అలాగే మూడు గ్యాస్ సిలిండర్లు సంవత్సరమునకు ఉచితంగా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం జిల్లా వ్యాప్తంగా, ప్రతి ఆడబిడ్డకు ప్రతి నెల రూ1500లు తెలుగుదేశం పార్టీ అందించటానికి ప్రణాళిక సిద్ధం చేసిందని అన్నారు. టిడిపి బీసీ విభాగం రాష్ట్ర నాయకుడు వీరంకి వెంకట గురుమూర్తి మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా రాజకీయంలో అపార అనుభవం కలిగిన నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేయటానికి మీ అందరి సహాయ, సహకారాలు అవసరమని అన్నారు. అలాగే పామర్రు నియోజకవర్గంలో వర్ల కుమార్ రాజాను ఎమ్మెల్యేగా, మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గంలో కొనకల్ల నారాయణను ఎంపిగా ఆదరించి గెలిపించాల్సిన అవసరం మీపై ఉందని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు, పెదపారుపూడి గ్రామ సర్పంచ్ చప్పిడి సమీరా కిషోర్, నత్తవాణి నియోజకవర్గ, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



వానపాముల సచివాలయంలో ధృవపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి - పెదపారుపూడి

మండలంలోని వానపాముల సచివాలయం పరిధిలో జమీ దింటకుర్రు, కొర్నిపాడు, రావులపాడు, గ్రామాలలో వాలంటీర్ల ద్వారా అర్జీలు పెట్టుకున్న 11 రకాల ధ్రువపత్రాలను ఎంపీపీ గోగం సురేష్, వైసిపి సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు గోళ్ళ సోమేశ్వరరావు, సర్పంచ్ పాతూరి రమేష్, జిల్లా పశు వైద్యులు జగనన్న సురక్ష మండల ప్రత్యేక అధికారి డాక్టర్ ఏ ఎస్ ఏ దివాకర్ చేతుల మీదుగా మంగళవారం ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష ద్వారా 11 రకాల సేవలు అందుబాటులోకి

ప్రజాశక్తి - పమిడిముక్కల

జగనన్న సురక్ష ద్వారా 11 రకాల సేవలు అందుబాటులోకి వస్తున్నాయని మండల అభివద్ధి అధికారి సుధా ప్రవీణ్ అన్న మంగళవారంనాడు పమిడిముక్కల మండలంలోని హనుమంతపురంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని అందజేశారు. ప్రభుత్వం నేరుగా ప్రజల వద్దకే రావాలని వారికి కావలసిన ఆదాయ కుల ధ్రువీకరణ జనన మరణ ధ్రువపత్రాలను వెంటనే పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమంతపురం గ్రామ సర్పంచ్ కలపాల రాంబాబు మండల ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్ గంజాల సీతారామయ్య విజయదుర్గ స్థానిక సచివాలయ సిబ్బంది ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

అప్రోచ్ రహదారి నిర్మించాలి

లంకపల్లి సచివాలయం వద్ద నిరసన

ప్రజాశక్తి ఘంటసాల





ఘంటశాల మండలం లంకపల్లి గ్రామ సచివాలయం రోడ్డు నుండి చల్లపల్లి టు మచిలీపట్నం హైవేకి అప్రోచ్ రోడ్ నిర్మించాలని లంకపల్లి గ్రామ సచివాలయం వద్ద గ్రామానికి చెందిన టిడిపి నాయకులు మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ రోడ్డులో టివిఎస్ మోపెడ్‌పై లంకపల్లి గ్రామవాసి పరిసే శివయ్య మచిలీపట్నం - చల్లపల్లి హైవే రోడ్డు ఎక్కుతూ అప్రోచ్ మెంట్ లేక అదుపుతప్పి పడి గాయపడ్డారు. అక్కడే ఉన్న తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ సభ్యులు గువ్వాబత్తిన నాగేశ్వరరావు స్పందిస్తూ దీనికి కారణం నేషనల్ హైవే రోడ్డు నాలుగు అడుగులు ఎత్తు వేయటం వల్లనే అన్నారు. ఇప్పటివరకు పది మంది వరకు రోడ్‌లో వెళుతూ గాయపడ్డారని వాపోయారు. ఈ విషయమై హైవే కాంట్రాక్టు సంస్థ సుదర్మా ఇన్ ఫ్రా ప్లాంటు మేనేజర్‌ని ఫోన్ చేసి అన్ని గ్రామాలకు రోడ్లకు అప్రోచ్‌మెంట్ చేస్తున్న మా లంకపల్లి గ్రామంలో హైవేకి ఆనుకుని ఉన్న ఇందిరాకాలనీ నుండి లంకపల్లి పీఏసీఎస్ వరకూ ఉన్న రోడ్లకు ఎందుకు అప్రోచ్‌మెంట్ చేయటం లేదని అడగగా, మాకు సంబంధం లేదు అని ప్లాంటు మేనేజరు సమాధానం చెప్పారు. ఈ విషయమై గువ్వాబత్తిన నాగేశ్వరరావు ఆధ్వర్యంలో లంకపల్లి గ్రామ పంచాయతీ ఆఫీసు ముందు టిడిపి శ్రేణులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు మెంబరు మోత్కూరి కోటినాగులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ సంచులకు స్వస్తి పలకాలి : కలెక్టర్

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ
పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ సంచులను వీలైనంత వరకు తగ్గించి గుడ్డ సంచులను ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డిల్లీరావు ప్రజలకు పిలుపునిచ్చారు. స్వచ్ఛ భారత్, స్వచ్ పక్వాడాలో భాగంగా మంగళవారం హెచ్‌పిసిఎల్ (హిందుస్థాన్ పెట్రోలియం కార్పోరేషన్ లిమిటెడ్) ఆధ్వర్యంలో పాత ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు గుడ్డ సంచులను కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల జీవన శైలిలో మార్పులు తెచ్చేందుకు అనేక కార్యక్రమాలు జిల్లాలో చేపడుతున్నామన్నారు. అందులో భాగంగా ప్లాస్టిక్ సంచులు, ప్లాస్టిక్ ఫ్లెక్సీలు, బ్యానర్స్, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదాన్ని అమలు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కాటన్ బ్యాగులు పంపిణీ చేయడం వల్ల ప్రజల్లో ఇది ఎందుకు చేస్తున్నారనే ఆలోచన కలుగుతుందన్నారు. విజయవాడలో ఉండే కెనాల్స్ వంతెన దగ్గర ప్లాస్టిక్ రహిత అవగాహన బోర్డులను ఏర్పాటు చేయడం అభినందనీయమని, ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాలు, వాటి నుండి తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఈ బోర్డులలో రాయడం జరిగిందన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బదులుగా ప్రత్యామ్నాయ వస్తువులను వాడాలని ప్రజలందరూ పర్యావరణ అనుకూల అలవాట్లను అలవర్చుకోవాలన్నారు. అనంతరం రైవస్, ఏలూరు కాలువల ఇరువైపుల ప్లాస్టిక్ బ్యాగులు, కవర్స్, బాటిల్స్ కాలువల్లో వేయరాదని ప్రజలకు తెలిపే విధంగా పర్యావరణ పరిరక్షణ అవగాహన బోర్డులను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌పిసిఎల్ సౌత్ సెంట్రల్ జోన్ జనల్ మేనేజర్ బెన్నీ థామస్, డిజియం రెబ్బా అంబేద్కర్, చీఫ్ మేనేజర్లు నక్కా విల్సన్, ఆదిత్య ఆనంద్, సీనియర్ మేనేజర్ బి.వి.విష్ణువర్ధన్‌రెడ్డి, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.





తానా సభల్లో డాక్టర్ 'ఇండ్ల'కు సత్కారం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: అమెరికాలోని ఫిలడెల్ఫియాలో జరిగిన తానా 23వ మహాసభల్లో సిరివెన్నెల గేయాలపై జరిగిన సదస్సులో నగరానికి చెందిన ప్రముఖ సైకియాట్రిస్ట్ డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి పాల్గొని ప్రసంగించారు. సిరివెన్నెల రాసిన మనసు పాటలపై డాక్టర్‌ఇండ్ల రామసుబ్బారెడ్డి ప్రసంగిస్తూ తెలుగు సినిమాలలో ఆత్రేయ తరువాత ఎక్కువగా మనసు పాటలు రాసింది సిరివెన్నెల అని వివరించారు. ఆత్రేయ పాటల్లో వేదన, విరహం, భగ్న ప్రేమ, వేదాంత దోరణి కనిపిస్తే, సిరివెన్నెల పాటల్లో ఆశావహ దృక్పథం, పట్టుదల, కష్టాలను ఎలా ఎదుర్కోవాలన్న సానుకూల దోరణి ఎక్కువగా కనపడుతుందన్నారు. తోటకూర ప్రసాద్ అధ్యక్షత వహించిన ఈసదస్సులో సిరివెన్నెల కుటుంబ సభ్యులతో పాటు జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు, కిరణ్ ప్రభ, జీడిగుంట విజయసారధి, కొండా వెంకట్,చిగురుమళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డిని ఘనంగా సత్కరించారు.

14న జిల్లాస్థాయి చెస్ పోటీలు, ఎంపికలు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: కృష్ణాజిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీన కానూరులోని సుభాష్ చంద్రబోస్ సైనిక్ అకాడమీలో ర్యాపిడ్ చెస్ సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు అకాడమి డైరెక్టర్ బి.వెంకట్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో పాల్గొనేవారు తప్పకుండా ఎపిచెస్ డాట్ ఓఆర్‌జి ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఈ నెల 13వ తేదీ సాయంత్రం 8 గంటల్లోగా పేర్లను నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ర్యాపిడ్‌లో ఇద్దరు, బ్రిడ్జ్ టోర్నమెంట్ నుండి ఇద్దరిని ఎంపిక చేసి రాష్ట్రస్థాయి పోటీలకు కృష్ణాజిల్లా జట్టు తరపున పాల్గొంటారని తెలిపారు. జిల్లాస్థాయి టోర్నమెంట్‌లో ఎంపికైన వారు ఈ నెల 22 , 23 తేదీలలో భీమవరంలో జరుగనున్న రాష్ట్రస్థాయి ర్యాపిడ్ చెస్ పోటీల్లో కృష్ణాజిల్లా జట్టు తరపున పాల్గొంటారని తెలిపారు. వీటికి సంబంధించిన ఇతర వివరాలకు 9700 775 220 ఫోన్ ద్వారా తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.

'పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు సరికాదు'

ప్రజాశక్తి-భవానీపురం: జనసేనాని పవన్ కళ్యాణ్‌పై వైసీపీ నాయకుల అనుచిత వ్యాఖ్యలు మానుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని 42వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షురాలు తిరుపతి అనూష అన్నారు. మంగళవారం 42వ డివిజన్ భవానీపురం, ట్రెండ్ సెట్ సెంటర్‌లో పవన్ చిత్రపటానికి అనూష ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్‌పై వైసీపీ నాయకులు అడ్డగోలు ఆరోపణలు చేస్తూ దూషించడం దారుణమన్నారు. స్థానిక 42వ డివిజన్ కార్పొరేటర్ చైతన్య రెడ్డి నకిలీ వాలంటీర్లను తీసుకువచ్చి పవన్ కళ్యాణ్ చిత్రపటంను దగ్ధం చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆవుల ప్రసాద్, తిరుపతి సురేష్, మహేశ్వరి, సూరిబాబు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: సమాజంలో ఆదరణ కరువైన కుష్టు వ్యాధిగ్రస్తులను, హెచ్‌ఐవి బాధితులను ఆదుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని గుణదల సోషల్ సర్వీస్ సెంటర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫాదర్ సునీల్ రాజు అన్నారు. గుణదలలోని సోషల్ సర్వీస్ సెంటర్ ఆధ్వర్యంలో మంగళవారం కేసరపల్లి సమీపంలోని లెప్రసీ కాలనీలో సోషల్ సర్వీస్ సెంటర్ బృందం సందర్శించి కాలనీలోని కుష్టు వ్యాధిగ్రస్తుల కుటుంబాలకు నిత్యావసర వస్తువులు, వారి పిల్లలకు స్కూల్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫాదర్ సునీల్ రాజు మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాలుగా గుణదల సోషల్ సర్వీస్ సెంటర్ నిరుపేదలు, అణగారిన వర్గాలకు, వ్యాధిగ్రస్తులకు, అగ్ని ప్రమాద, తుఫాన్ బాధితులకు తమ వంతు సహాయ సహకారాలను అందిస్తుందన్నారు. సామాజిక సేవలో భాగంగా 74 మంది వ్యాధిగ్రస్తుల పిల్లలకు స్కూల్ బ్యాగ్స్, బూట్లు, పుస్తకాలు తదితర వస్తువులు అందించినట్లు తెలిపారు. అలాగే కుష్టు వ్యాధిగ్రస్తుల కాలనీలో 60 మంది కుటుంబాలకు నిత్యావసరాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ సర్వీస్ సెంటర్ అసిస్టెంట్ ఫాదర్ మెరుగుమాల వినోద్, పసల బాలస్వామి, ప్రకాష్, జోసఫ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



హిమాలయ బేబి క్రీమ్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ప్రముఖ వెల్‌నెస్ బ్రాండ్‌లో ఒకటైన హిమాలయ కంపెనీ నుండి బేబీ కేర్ క్రీమ్‌ను విడుదల చేసినట్లు సంస్థ ప్రతినిధి ఈశ్వర్ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. బేబీ కేర్ క్రీమ్‌లో కొబ్బరి పాల ప్రోటీన్, ఇతర సహజ పదార్థాల మిశ్రమం పోషకాలతో సుసంపన్నమైన కొత్త జోడింపుతో విడుదల చేసినట్లు తెలిపారు. బేబీ బార్‌ను ప్రత్యేకంగా నవజాత శిశువులు, సున్నితమైన చర్మం కలిగిన శిశువుల కోసం 5.5 పీహెచ్ బ్యాలెన్స్‌తో రూపొందించినట్లు తెలిపారు. ఇది వంద శాతం సబ్బు రహితంగా ఉంటుందన్నారు. సహజమైన మాయిశ్చరైజర్‌ల సుగుణాలు ఉండటం చేత శిశువు స్నానం చేసిన తరువాత చర్మానికి పోషణ, రక్షణ, తేమను అందించడంలో సహాయపడుతుందని తెలిపారు.

అమెజాన్ ప్రైమ్ డే ఆఫర్లు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్
వినియోగదారులకు చక్కని షాపింగ్ అనుభూతిని అందించేందుకు అమెజాన్ ప్రైమ్ డే డీల్స్‌తో ప్రత్యేక ఆఫర్లను ఈ నెల 15, 16 తేదీలలో అందిస్తున్నట్లు సంస్థ ప్రతినిధి రాజేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అమెజాన్ ద్వారా షాపింగ్ జులై 15వ తేదీ ఉదయం 12 గంటలకు ప్రారంభమై జులై 16వ తేదీ ఉదయం 11.59 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. రెండు రోజుల షాపింగ్ అనుభూతిని వినియోదదారులు పొందవచ్చని తెలిపారు. ఇందులో స్మార్ట్‌ఫోన్స్, ఎలక్ట్రానిక్స్, టివిలు, ఉపకరణాలు, అమెజాన్ డివైజ్‌లు, ఫ్యాషన్, బ్యూటీ, హెూమ్ కిచెన్, ఫర్నిచర్, నిత్యావసరాలు ఇంకా ఎన్నో వాటిని ప్రత్యేక ఆఫర్ల ద్వారా పొందవచ్చని తెలిపారు.

వినోదాత్మక చిత్రం 'స్లమ్ డాగ్ హస్బెండ్'



ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: నగరంలో స్లమ్ డాగ్ హస్బెండ్ చిత్ర యూనిట్ సందడి చేసింది. ఈనెల 21వ తేదీన చిత్రం విడుదల నేపథ్యంలో బందర్ రోడ్ లోని ఒక హెూటల్లో చిత్ర యూనిట్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసింది. తొలుత నిడమానూరు లోని శ్రీ చైతన్య కాలేజీలో విద్యార్థులతో కలిసి చిత్ర యూనిట్ ముచ్చటించింది. హీరో హీరోయిన్ తో సెల్ఫీలు దిగేందుకు విద్యార్థులు పోటీపడ్డారు. విలేకరుల సమావేశంలో హీరో సంజయ్ రావు మాట్లాడుతూ స్లం డాగ్ హస్బెండ్ చిత్రం పూర్తిస్థాయి వినోదాత్మక చిత్రమని, ఇందులో ఏ విధమైన అడల్ట్ కంటెంట్ ఉండదని చెప్పారు. మనుషుల కంటే జంతువులే విధేయంగా ఉంటాయి అనే పాయింట్ తీసుకొని దర్శకుడు శ్రీధర్ ఈ చిత్రాన్ని చాలా చక్కగా తీశారని తెలిపారు. ప్రేక్షకులకు ఈ సినిమా కొత్త అనుభూతిని ఇస్తుందని పేర్కొన్నారు. ఈ సినిమాలో నటుడు బ్రహ్మాజీ, సప్తగిరి యాదమ్మ రాజు మధ్య వచ్చే కామెడీ సన్నివేశాలు ప్రేక్షకులను కడుపుబ్బ నవ్విస్తాయని పేర్కొన్నారు. ఈనెల 21వ తేదీన ఈ సినిమా విడుదల కానందుని ప్రేక్షకులు తమ చిన్న చిత్రాన్ని ఆదరించాలని ఆయన కోరారు. హీరోయిన్ ప్రణవి మాట్లాడుతూ స్లం డాగ్ హస్బెండ్ చిత్రం ప్రేక్షకులను కచ్చితంగా నవ్విస్తుందని ఆమె తెలిపారు. దర్శకుడు శ్రీధర్ ఈ సినిమాను పూర్తిస్థాయి వినోదాత్మకంగా చిత్రీకరించారని ఆమె చెప్పారు. స్వతంత్రం సహ నిర్మాత చింతా మేర్వాన్ మాట్లాడుతూ స్లండాగ్ హస్బెండ్ చిత్రంలో హీరో కుక్కను పెళ్లి చేసుకోవడంతో వచ్చే కష్టాలను దర్శకుడు చాలా చక్కగా చిత్రీకరించారని చెప్పారు.

వీసా మోసాల పట్ల అప్రమత్తత అవసరం

ప్రముఖ న్యాయవాది శ్రీనివాసరావు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: విదేశాలకు వెళ్లే ప్రజలు మోసాలకు గురి కాకుండా అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ అంతర్జాతీయ న్యాయవాది కావేటి శ్రీనివాసరావు సూచించారు. అమెరికాతో పాటు విదేశాల్లో ఉద్యోగాల పేరుతో బ్రోకర్లు తప్పుడు వెబ్సైట్లను సృష్టించి ప్రజలను మోసం చేస్తున్నారని, అలాంటి వాటి పట్ల ప్రజల్లో అవగాహన పెరగాలని కోరారు. ఇమిగ్రేషన్ లో ఇబ్బందులు పడకుండా తాము న్యాయ వాదులకు అవగాహన కలిస్తున్నట్లు వివరించారు. ప్రస్తుతం విజయవాడలో అవగాహనా సదస్సు అనంతరం విశాఖపట్నంలో నిర్వహించనున్నట్లు చెప్పారు. వివిధ దేశాల ఇమ్మిగ్రేషన్ చట్టాలపై అవగాహన కల్పించడం, న్యాయవాద వత్తిలో ఇమ్మిగ్రేషన్ విభాగంలో ఉపాధి అవకాశాల అవగాహన కోసం మంగళవారం బెజవాడ బార్ అసోసియేషన్, కావేటి లా ఫర్మ్ సంయుక్త ఆధ్వర్యంలో బెజవాడ బార్ అసోసియేషన్ కాన్ఫరెన్స్ హాల్‌లో సెమినార్ నిర్వహించారు. కావేటి లా ఫర్మ్ అధినేత, ప్రముఖ అంతర్జాతీయ న్యాయవాది కావేటి శ్రీనివాసరావు, బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కేబి సుందర్, ప్రధాన కార్యదర్శి జె. శ్రీధర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ దేశాల ఇమ్మిగ్రేషన్ చట్టాల తో పాటు ప్రవాస భారతీయుల న్యాయ వివాదాలు, అంతర్జాతీయ న్యాయవాద వత్తిలో స్థిరపడాలని యోచిస్తున్న యువ న్యాయవాదులకు అవగాహన కల్పించారు. ఇంటర్నేషనల్ లా ఫర్మ్ లో ఇంటర్న్ షిప్ అవకాశాలు, విదేశాల్లో స్థిరపడే యోచనలో ఉన్న ఔత్సాహికులకు సరైన మార్గదర్శనం చేసే ఉద్దేశంతో ఈ సెమినార్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని న్యాయవాదులు, ఇమ్మిగ్రేషన్ న్యాయవాద వత్తిలో స్థిరపడాలని యోచిస్తున్న యువ న్యాయవాదులు, విద్య, ఉద్యోగ అవకాశాల ద్వారా విదేశాల్లో స్థిరపడాలని యోచిస్తున్న విద్యార్థులు వారి తల్లితండ్రులు ఈ సదవకాశాన్ని వినియోగించుకుని వివిధ దేశాల ఇమ్మిగ్రేషన్ చట్టాలు, అవకాశాలపై అవగాహన పెంచుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని శ్రీనివాసరావు తెలిపారు.

